## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 32 | గురువారం, మే 2, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8




## సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావని అర్థమైంది: చంద్రబాబు

### గుంటూరులో చంద్రబాబు భారీ రోడ్ షో

టీడీపీ అధినేత చంద్రబాబు గుంటూరు రోడ్ షోలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో నవ్యోత్సాహం పొంగిపొర్లుతోందని అన్నారు. ఇవాళ గుంటూరులో నిర్వహించిన రోడ్ షోలో మహిళలు కూడా మగవారితో సమానంగా జెండాలు పట్టుకుని పరుగులు తీశారని, ఇది చూశాక సైకో పార్టీకి డిపాజిట్లు కూడా రావని అర్థమైందని అన్నారు. అమరావతిలో గుంటూరు ఓ భాగమని, అమరావతి రాజధాని కొనసాగి ఉంటే గుంటూరు ఏ స్థాయిలో ఉండేదో అని వ్యాఖ్యానించారు. సైకో వచ్చి మొత్తం నాశనం చేశాడని మండిపడ్డారు. నేను క్రియేట్ చేసిన రికార్డులను నేను బద్దలు కొట్టాలనేది నా సంకల్పం అని చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాదులో అవుటర్ రింగ్ రోడ్డు 163 కిలోమీటర్లు అయితే, అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు 185 కిలోమీటర్లు అని వెల్లడించారు. చిలకలూరిపేట వరకు అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు వెళ్లేదని వివరించారు. అటు విజయవాడ అవతల హనుమాన్ జంక్షన్ వరకు వెళ్లేదని తెలిపారు. "ఈ దుర్మార్గుడు వచ్చి నా కలలన్నీ విధ్వంసం చేశాడు... అదీ నా బాధ. ఏ నాయకుడైనా నమ్మకం కోల్పోతే మనుగడ సాగించలేడు. నా మీద నమ్మకంతో నేను ఇచ్చిన పిలుపుతో రైతులు భూములు ఇచ్చారు. ఒక్క రూపాయి పెట్టుబడి లేకుండా 35 వేల ఎకరాలతో రాజధాని ప్రారంభించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఇక్కడుండే వారిని అడుగుతున్నా... 2019లో మీ భూమి విలువ ఎంత? ఇప్పుడు ఎంత? మీ ఇంటి బాడుగలకు ఏమైనా డిమాండ్ ఉందా? అమరావతి రాజధాని కావాలా, వద్దా? అమరావతి మాత్రం కావాలి... ఓటు మాత్రం వేయం, మళ్లీ డబ్బులిస్తే సైకోకు ఓటు వేస్తాం... అంతేనా మీ ఆలోచన? మీకు రోషం ఉందా, లేదా? కోపం ఉందా, లేదా? ఒక్క అమరావతి మాత్రమే కాదు, ఇంకా ఏం నష్టపోయారో అర్థమైందా? ఇంకా వైసీపీ వాళ్లు ఇక్కడ తిరుగుతున్నారు.. ఇవాళ చూపించిన హుషారును వాళ్ల ముందు కూడా చూపించి... ఇక మీరు ఇక్కడికి రావొద్దని చెప్పండి అని చంద్రబాబు వివరించారు.

## ఇవ్వడమే జగన్‌కు తెలుసు: సీఎం జగన్

**మీ బిడ్డ జగన్‌ను ఓడించలేమని, ఆ పేద అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు, వారి కుటుంబ సభ్యులు మోసపోవడానికి సిద్ధంగా లేరని, ఎంత ప్రలోభపెట్టినా తన మాటలు నమ్మట్లేదని గ్రహించిన చంద్రబాబు నోట జగన్‌ను చంపేస్తే ఏమవుతుంది? అన్నమాట వినిపిస్తోంది. నాడు వైఎస్సార్ గాల్లో కలిసిపోతాడని అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు వ్యాఖ్యలు చేశాడు. నేడు జగన్‌ను చంపేస్తే తప్పేమిటని అంటున్నాడు. రాజకీయాల్లో ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా?**

**-బొబ్బిలి సభలో సీఎం జగన్**



ఏలూరు: 'జగన్ ఎలాంటివాడో నీకు తెలియదేమో కానీ ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదకూ తెలుసు చంద్రబాబూ! జగన్ భూములు ఇచ్చేవాడే కానీ నీలా భూములు లాక్కునేవాడు కాదు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అంటే చంద్రబాబుకు తెలియదు. వందేళ్ల క్రితం బ్రిటీష్ హయాంలో జరిగిన సర్వే తర్వాత ఇప్పుడు చేపట్టిన సర్వేతో పక్కాగా రికార్డులు సృష్టించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడమే దీని ఉద్దేశం. 15 వేల గ్రామ సచివాలయాల్లో 15 వేల మంది సర్వేయర్లను నియమించి ఇలా సర్వే చేసిన పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. రైతన్నలు కోర్టులు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని మార్చి ప్రతి ఒక్కరికీ వారి భూములపై సంపూర్ణ హక్కులు కల్పించాలనే లక్ష్యంతో రీ సర్వే ద్వారా సరిహద్దు రాళ్లను నాటించి రికార్డులు అప్‌డేట్ చేసి ఆ పత్రాలన్నీ రిజిస్ట్రేషన్ చేసి రైతన్నలకు ఇస్తున్నాం. ఇంత గొప్ప కార్యక్రమానికి చేతనైతే మద్దతు పలకాలేగానీ చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. మనం అమలు చేసిన పథకాల గురించి చెబుతుంటే చంద్రబాబుకు కోపం వస్తోంది. గత 59 నెలల కాలంలో ఎన్నడూ లేని విప్లవాత్మక సంస్కరణలను మీ బిడ్డ తెచ్చినందుకే ఆయనకు కోపం వస్తోంది. ఈ ఎన్నికల్లో బాబును ఓడించడమంటే పేదలను గెలిపించడమే' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. నేరప్రవృత్తికి చంద్రబాబు నిలువెత్తు నిదర్శనమని, వెన్నుపోట్లు, హత్యలతోనే ఆయన రాజకీయాలు ముడిపడి ఉంటాయని ధ్వజమెత్తారు. సొంతమామ ఎన్టీఆర్‌ను, వంగవీటి రంగాను, పింగళి దశరథరామ్‌ను, ఐఏఎస్ అధికారి రాఘవేంద్రరావును కుట్రలతోనే కడ తేర్చారన్నారు. బుధువారం విజయనగరం జిల్లా బొబ్బిలి, అనకాపల్లి జిల్లా పాయకరావుపేట, ఏలూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో సీఎం జగన్ మాట్లాడారు.




## గాజు గ్లాసు గుర్తు... హైకోర్టులో జనసేనకు పూర్తిస్థాయిలో దక్కని ఊరట

ఏపీలో పొత్తు కారణంగా జనసేన పార్టీ ఈసారి ఎన్నికల్లో 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో మాత్రమే పోటీ చేస్తోంది. అయితే, జనసేన పార్టీకి చెందిన గాజు గ్లాసు గుర్తును ఈసీ ఫ్రీ సింబల్ కేటగిరీలో చేర్చడంతో సమస్య వచ్చి పడింది. తాము పోటీ చేయని చోట్ల గాజు గ్లాసు గుర్తును ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించవద్దంటూ జనసేన పార్టీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. అయితే, జనసేన పిటిషన్ ను ఏపీ హైకోర్టు నిన్న విచారించింది. వివరణ ఇచ్చేందుకు ఈసీ 24 గంటల గడువు కోరడంతో విచారణ నేటికి వాయిదా వేసింది. ఇవాళ విచారణ కొనసాగింపు సందర్భంగా ఎన్నికల సంఘం నేడు కోర్టుకు వివరణ ఇచ్చింది. జనసేన పార్టీ పోటీ చేస్తున్న మచిలీపట్నం, కాకినాడ ఎంపీ స్థానాల పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో గాజు గ్లాసు గుర్తును ఎవరికీ కేటాయించబోమని కోర్టుకు తెలియజేసింది. అంతేకాకుండా, జనసేన పార్టీ పోటీ చేస్తున్న 21 అసెంబ్లీ స్థానాలు ఏ ఎంపీ స్థానాల పరిధిలోకి వస్తాయో, ఆయా ఎంపీ స్థానాల్లో అభ్యర్థులకు కూడా గాజు గ్లాసు గుర్తును కేటాయించబోమని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది అవినాశ్ దేశాయ్ హైకోర్టుకు వివరించారు. ఒక విధంగా ఇది జనసేనకు పాక్షిక ఊరటగానే చెప్పుకోవాలి. ఎందుకంటే, జనసేన పోటీ చేసే స్థానాలు మినహాయించి మిగతా చోట్ల ఎవరికైనా గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తే, ఓట్లు చీలే ప్రమాదం ఉందని జనసేన నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## కార్యకర్తల కోసం నా ప్రాణాలైనా ఇస్తా... నా కొడుకు లేడు, మీరే వారసులు: మంత్రి కోమటిరెడ్డి

'కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైనా ఇస్తా. నాకు కొడుకు లేడు. మీరే నా వారసుల'ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. నల్గొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గల్లీ నుంచి ఢిల్లీ వరకు తనను పంపించిన మీకు (కార్యకర్తలు) నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే అన్నారు. నల్గొండ ప్రభుత్వాసుపత్రిలో సొంత డబ్బులతో 35 ఏసీలు పెట్టించానన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఏ పని కావాలన్నా తాను చేసుకొని వస్తానన్నారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లోనూ మన అభ్యర్థికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.

## నాపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా?: అమిత్ షా ఫేక్ వీడియోపై రేవంత్ ఆగ్రహం

### బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమేనని వ్యాఖ్య

### ఇది నాపై దాడి మాత్రమే కాదు... తెలంగాణపై, బడుగు బలహీన వర్గాలపై దాడిగా పేర్కొన్న సీఎం

### ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా

తనపై కేసులు పెట్టడానికి తెలంగాణలో పోలీసులు లేరా? ఢిల్లీ పోలీసులు అయితే కేంద్రం అధీనంలో ఉంటారు కాబట్టి అక్కడి పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి నోటీసులు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా ఫేక్ వీడియోపై ఆయన బుధవారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని హెచ్చరించారు. ఇండియా కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బలహీనవర్గాలకు అండగా ఉండేది ఇండియా కూటమి మాత్రమే అన్నారు. ఎన్నికల ప్రచారంలో తనను అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు.

**ఇది నాపై దాడి మాత్రమే కాదు....**

రాజ్యాంగాన్ని మార్చాలా? వద్దా? అనేదే ఈ ఎన్నికల్లో చర్చనీయాంశమన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని... రిజర్వేషన్లు తొలగించాలనేది బీజేపీ నిర్ణయమని ఆరోపించారు. తనకు నోటీసులు ఇవ్వడం అంటే తనపై దాడిగా భావించడం లేదన్నారు. ఇది తెలంగాణపై, దళితులు, గిరిజనులపై దాడి అన్నారు. ప్రశ్నిస్తే లోపల వేస్తానని అమిత్ షా అంటున్నారని... ఇలాంటి సమయంలో మీరు ఎటువైపు నిలబడతారో ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. రిజర్వేషన్లపై ఏం మాట్లాడాలో... ఏం చెప్పాలో కిషన్ రెడ్డికి



అర్థం కావడం లేదన్నారు. ఈస్ట్ ఇండియా కంపెనీ నాడు దేశాన్ని ఆక్రమించినట్లు, ఇప్పుడు అంబానీ, అదానీలు బయలుదేరారని ఆరోపించారు. వారిద్దరికి మోదీ అండగా నిలిచారన్నారు. కేంద్రంలో 30 లక్షల ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం నవరత్న కంపెనీలను అమ్మేసిందని... దాంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రధాని మోదీ కన్వర్టెడ్ బీసీ అని ఎద్దేవా చేశారు. ఆయన సీఎం అయ్యాక తన సామాజికవర్గాన్ని బీసీలలో కలిపారన్నారు. అందుకే ఆయనకు బీసీలపై ప్రేమ లేదన్నారు.



## నేను చెప్పింది తప్పని నిరూపిస్తే రేపే ఎమ్మెల్యే పదవికి రాజీనామా: కేటీఆర్

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మోదీ ప్రభుత్వం బడా కార్పోరేటర్లకు పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయలేదని నిరూపిస్తే తాను రేపే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. మే డే సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... కరోనా కాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మోదీ పట్టించుకోలేదని ఆరోపించారు. కార్మికులను, కర్షకులను మోదీ చావగొట్టారన్నారు. 2014లో మోదీ ప్రధాని అయ్యే నాటికి ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్లు కాగా, ఇప్పుడు 84 డాలర్లుగా ఉందని, కానీ మన వద్ద చమురు ధరలు పెరిగా యన్నారు. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రంలో పన్నులు పెంచలేదని, కానీ మోదీ మాత్రం పన్నుల మీద పన్నులు వేసి రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# చింతగూడ రజక సంఘం ఎన్నిక

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోనిచింతగూడెం గ్రామ రజక సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అధ్యక్షులుగా సట్ల సత్తన్న, ఉపాధ్యక్షులుగా పున్నం రాజన్న, కార్యదర్శిగా చిలిమల శేఖర్, సలహాదారులుగా రాజన్న, తిరుపతి, మల్లేష్, చంద్రయ్య ,లక్ష్మణ్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని సంఘ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వినయ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బీర్పూర్ మల్లేష్, వార్డ్ మెంబర్స్ పానుగంటి శ్రీనివాస్, గ్రామ పెద్దలు సుతారి లచ్చన్న, ఆరే శిరీష్ కుమార్, మంద గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ముష్టికుంట్ల గ్రామంలో మేడే వేడుకలు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మే 1:- మండలం లోని ముష్టికుంట గ్రామంలో బుధవారం ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఉపాధి హామీ పని వద్ద మేడే జెండాని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకటరాజ్యం ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ... ఉపాధి హామీ పనులను 10 గంటల వరకే నిర్వహించాలని, రోజుకు 300/- కూలీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, కార్మికులు దుంపల ఆనందరావు, దిల్ రాజు, భద్రాచలం, సీతారాములు, వీరబాబు, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



## మేడే సంబరాలు జరుపుతున్న

# కార్మికులు కార్మికులకువేతనం పెంచాలిఅని డిమాండ్

### మేడే సందర్భంగా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి బండారి ఐలయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 1 జన సముద్రం న్యూస్ ఉపేందర్ మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో మే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బండారి ఐలయ్య కార్మికుల గురించి మాట్లాడుతూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు కర్షకులను కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పనికి తగిన ఫలితం అందించాలని డిమాండ్ చేశారు దురదృష్టవశాత్తు ఎవరైనా కార్మికులు ప్రమాదానికి గురి అయినప్పుడు వారికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు పని గంటలు తగ్గించి వేతనం ఎక్కువగా ఇప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మేడే వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ మేడే జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారి ఐలయ్య మాధవిశెట్టి నాగేశ్వరావు రాములు నిరంజన్ సైదులు కస్తాల నవీను మీరు మల్ల శంకర్ కొండలరావు బాబురావు భాను తదితరులు పాల్గొన్నారు



# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఏఎంసీ డైరెక్టర్

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండలానికి చెందిన మాజీ ఏఎంసి డైరెక్టర్ అన్నే కాంతామని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా, ఒకసారి మండల మహిళా అధ్యక్షురాలిగా బి ఆర్ ఎస్ పార్టీలో పని చేశానని గతంలో కూడా మరి కొన్ని పార్టీలలో సీనియర్ నాయకురాలిగా అనేక పదవులలో కొనసాగనని బిఆర్ఎస్ పార్టీ లో చాలా కష్టపడి ద్వితీయ శ్రేణి నాయకురాలుగా కొనసాగుతున్న అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు సమావేశానికి తమకు సమాచారం ఇవ్వలేదని ఆవేదనతో తనకు పార్టీలో సరైన గుర్తింపు లభించడం లేదని మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నాను ప్రకటించారు.

# బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ రద్దు తథ్యం

## ఎమ్మెల్యే బాలు నాయక్



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మేబీ1 కొండమల్లేపల్లి మండలంలోని వర్ధమాని గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మంత్తు,శ్రీను,రాములు,సురేష్,కిషన్ తో పాటు కార్యకర్తలు భారీ మొత్తంలో బిఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దు తథ్యం.. అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కడానికి బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న కుట్రల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలి అన్నారు.భారతీయ జనతా పార్టీ గత పది సంవత్సరాలుగా దేశాన్ని మతం ముసుగులో పట్టిపిడిస్తూ , ప్రశ్నించే గొంతులను కట్టడి చేస్తూ, కార్పొరేటర్ దోపిడిదారులను దేశం సొత్తును కట్టుబెట్టిందని మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే అధికారం చేపట్టిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలు కుదుర్చుకొని ఈ ఎన్నికల్లో ముందుకు సాగుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ అన్నారు.బిజెపికి, బీఆర్ఎస్ కి ఓటు వేస్తే మన కంటిలో మనమే వేలు పెట్టుకున్న వాళ్ళం అవుతామని, అందుకు మనమందరం అప్రమత్తంగా ఉండి నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, చైర్మన్ దూదిపాల డా. వేణుధర్ రెడ్డి,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్,ముక్కమల్ల వెంకటయ్య,కొండ్ర శ్రీశైలం యాదవ్,మాజీ సర్పంచ్ మధు నాయక్,బ్రహ్మయ్య,వెంకన్న, జగదీష్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో నిప్పు.. పర్యావరణానికిపెను ముప్పు?

జన సముద్రం న్యూస్, మే,1 (పాపన్నపేట) మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో పత్తి కట్టెతో పాటు వరి గడ్డిని పొలాల్లోనే ఉంచి నిప్పంటిస్తున్నారు.యాసంగి వరి కోతలు ప్రారంభం కాగా, పత్తి పంట కాలం పూర్తయింది. దీంతో రైతులు పంట చేళ్లలో పత్తి కట్టెను తొలగించి వేసవి దుక్కులకు సిద్ధం చేస్తున్నారు. అయితే పత్తి కట్టెతోపాటు వరి గడ్డిని పొలాల్లోనే ఉంచి నిప్పంటిస్తున్నారు. దీంతో పంటపొలాల్లో మంటలు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. చుట్టు పక్కల పరిసరాల్లో దట్టమైన పొగ వ్యాపిస్తోంది. అంతేకాక చుట్టు పక్కల పొలాల్లోకి మంటలు వ్యాపించి అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పర్యవరణానికి ముప్పు వాటిల్లడంతోపాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. గతంలో పత్తి కట్టెలను సేకరించి ఇంటికి తరలించి వంట చెరుకుగా వాడుకునే వారు. అలాగే వరి గడ్డిని పశువులకు మేత కోసం ఉపయోగించే వారు. ప్రస్తుతం గ్రామాల్లో పశువుల సంఖ్య తగ్గడంతో చాలామంది రైతులు గడ్డిని పొలాల్లోనే ఉంచి దగ్ధం చేస్తున్నారు. దీంతో పంట పొలాల్లోని భూసారం తగ్గిపోతుండడంతో పాటు పంట దిగుబడి తగ్గుతోంది. రైతులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. కాగా, రైతులకు అవగాహన కల్పించాల్సిన వ్యవసాయాధికారులు మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అవగాహన లేక రైతులు పొలాల్లో గడ్డి, పత్తి కట్టెకు నిప్పు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రైతులకు అవగాహన సదుస్సులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు : యాసంగి వరి కోతలు మొదలవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ తగ్గడంతో వరి కోతలు పూర్తి కాగానే రైతులు పంట పొలాల్లో వరి గడ్డిని కాల్చడం పర్యవరణానికి ముప్పుగా మారుతోంది. వరి గడ్డిని కాల్చడం వల్ల క్లోరో ఫ్లోరో కార్బన్స్ వెలువడుతుంటాయి. రైతులు వరి గడ్డితోపాటు పత్తి కట్టె కాల్చొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కాల్చడం వల్ల భూ భౌతిక పరిస్థితుల్లో పెను మార్పులు రావడంతోపాటు దిగుబడులుపై ప్రభావం చూపిస్తాయని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం పొలాల్లో మంటలు పెట్టొద్దని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ రాష్ట్రాల్లోని వ్యవసాయ అధికారులు ఎక్కడ అమలు చేయడం లేదు.వరి, పత్తి కట్టె కాల్చడంతో...ప్రస్తుతం యాసంగి వరి పొలాలు కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. వాసకాలంలో సాగు చేసిన పత్తి పంట పూర్తి అయింది. రైతులు వారి పంట చేళ్లలో ఉన్న పత్తి కట్టెలను పొలం నుంచి తొలగించి వేసవి దుక్కులు సిద్ధం చేస్తున్నారు. రైతులు పత్తి కట్టెలతోపాటు వరి గడ్డిని కాల్చుడం వల్ల పర్యవరణానికి ముప్పు వాటిల్లడంతోపాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. పత్తి కట్టెలను సేకరించి ఇంటికి తరలించి వంట చెరుకుగా వాడుకునే వారు. వరి గడ్డని రైతులు పశువులకు మేత కోసం ఉపమోగించే వారు. ఎండిన గడ్డిని కుప్పగా పెట్టి పశువులకు మేతగా వాడుకునే వారు. ప్రస్తుతం గ్రామాల్లో పశువుల సంఖ్య తగ్గడంతో చాలా మంది రైతులు వరి గడ్డని పొలం నుంచి తరలించకుండానే పొలాల్లోనే నిప్పు పెట్టి దగ్ధం చేస్తున్నారు. దీంతో ప్రమాదకర స్థాయిలో పొగ వెలువడుతోంది. అంతేకాక చుట్టు పక్కలకు సైతం మంటలు వ్యాపించి అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.?క్లోరో ఫ్లోరో కార్బన్స్ విడుదల...పొలంలోని వరి గడ్డని కాల్చడం వల్ల క్లోరో ఫ్లోరో కార్బన్? (సీఎఫ్?సీ) విడుదల అవుతుందని పర్యవరణ వేత్తలు అంటున్నారు. క్లోరో ఫ్లోరో కార్బన్?తో పర్యవరణానికి పెనుముప్పుగా భావిస్తున్నారు. వాస్తవానికి వరి పండిస్తున్న ప్రాంతాల్లో మిథేన్? గ్యాస్? వెలువడుతుంది. మిథేన్? గ్యాస్? వర్యవరణానికి ముప్పుగా భావిస్తున్న నేపథ్యంలో రైతులు వరి గడ్డి, పత్తి కట్టెలు కాల్చడం వల్ల వస్తున్న కాలుష్యంతో మరింత ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కాల్చడం వల్ల పర్యవరణంతోపాటు పంటలపై ప్రభావం చూపుతుందని అగ్రికల్చర్? ఆఫీసర్లు అంటున్నారు. పంట పొలాల్లో మంటలు వేయడం వల్ల భూ భౌతిక పరిస్థితులు పూర్తిగా మారి పోయి భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని హెచ్చరిస్తున్నారు.ఆర్థికంగాను నష్టం???రైతులు అవగాహన లేక వరి గడ్డి, పత్తి, కంది కట్టెలను పంట పొలాల్లో కాల్చడం వల్ల భూసారం తగ్గడంతోపాటు పలువురు రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. ఎండకాలం కావడంతో గడ్డి, కట్టెలు కాల్చుతున్న సమయంలో మంటలు ఇతర వ్యవసాయదారుల పొలంలో వ్యాపిస్తున్నాయి. ఇలా వ్యాపించిన మంటలతో కరెంట్? మోటర్లు, వైర్ల, పైప్?లైన్లు కాలిపోతున్నాయి. విలువైన వస్తువులు కాలిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రోడ్ల వెంట వ్యాపిస్తున్న మంటలతో హరితహారంలో నాటిన మొక్కలు సైతం చనిపోతున్నాయి. అవగాహన సదస్సులేవి..? పర్యవరణ పరిరక్షణతోపాటు భూ భౌతిక స్థితిగతులను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం గతంలో పంట పొలాల్లో మంటలు పెట్టొద్దని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రాల్లోని అగ్రికల్చర్? ఆఫీసర్లతో అమలు చేయించాలని పేర్కొన్నది. జిల్లాలో ఎక్కడా అగ్రికల్చర్? ఆఫీసర్లు రైతులకు పంట పొలాల్లో మంటలు పెట్టొద్దని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. రైతులకు అవగాహన లేకపోవడంతో పంట పొలాల్లో మంటలు వేయడం వల్ల అనేక నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా అగ్రికల్చర్? ఆఫీసర్లు చొరవ తీసుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు పర్యవరణవేత్తలు కోరుతున్నారుపోలాల్లోనే ఉంచి నిప్పంటిస్తున్నారు యాసంగి వరి కోతలు ప్రారంభం కాగా, పత్తి పంట కాలం పూర్తయింది. దీంతో రైతులు పంట చేళ్లలో పత్తి కట్టెను తొలగించి వేసవి దుక్కులకు సిద్ధం చేస్తున్నారు. అయితే పత్తి కట్టెతోపాటు వరి గడ్డిని పొలాల్లోనే ఉంచి నిప్పంటిస్తున్నారు. దీంతో పంటపొలాల్లో మంటలు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. చుట్టు పక్కల పరిసరాల్లో దట్టమైన పొగ వ్యాపిస్తోంది. అంతేకాక చుట్టు పక్కల పొలాల్లోకి మంటలు వ్యాపించి అగ్నిప్రమాదాలు



చోటుచేసుకుంటున్నాయి. పర్యవరణానికి ముప్పు వాటిల్లడంతోపాటు ఆర్థికంగా నష్టపోతు న్నారు. గతంలో పత్తి కట్టెలను సేకరించి ఇంటికి తరలించి వంట చెరుకుగా వాడుకునే వారు. అలాగే వరి గడ్డిని పశువులకు మేత కోసం ఉపయోగించే వారు. ప్రస్తుతం గ్రామాల్లో పశువుల సంఖ్య తగ్గడంతో చాలామంది రైతులు గడ్డిని పొలాల్లోనే ఉంచి దగ్ధం చేస్తున్నారు. దీంతో పంట పొలాల్లోని భూసారం తగ్గిపోతుండడంతో పాటు పంట దిగుబడి తగ్గుతోంది. రైతులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. కాగా, రైతులకు అవగాహన కల్పించాల్సిన వ్యవసాయాధికారులు మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అవగాహన లేక రైతులు పొలాల్లో గడ్డి, పత్తి కట్టెకు నిప్పు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రైతులకు అవగాహన సదుస్సులు నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. యాసంగి వరి కోతలు మొదలవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ తగ్గడంతో వరి కోతలు పూర్తి కాగానే రైతులు పంట పొలాల్లో వరి గడ్డిని కాల్చడం పర్యవరణానికి ముప్పుగా మారుతోంది. వరి గడ్డిని కాల్చడం వల్ల క్లోరో ఫ్లోరో కార్బన్స్ వెలువడుతుంటాయి. రైతులు వరి గడ్డితోపాటు పత్తి కట్టె కాల్చొద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కాల్చడం వల్ల భూ భౌతిక పరిస్థితుల్లో పెను మార్పులు రావడంతోపాటు దిగుబడులుపై ప్రభావం చూపిస్తాయని అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం పొలాల్లో మంటలు పెట్టొద్దని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ రాష్ట్రాల్లోని వ్యవసాయ అధికారులు ఎక్కడ అమలు చేయడం లేదు.వరి, పత్తి కట్టె కాల్చడంతో...ప్రస్తుతం యాసంగి వరి పొలాలు కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. వాసకాలంలో సాగు చేసిన పత్తి పంట పూర్తి అయింది. రైతులు వారి పంట చేళ్లలో ఉన్న పత్తి కట్టెలను పొలం నుంచి తొలగించి వేసవి దుక్కులు సిద్ధం చేస్తున్నారు. రైతులు పత్తి కట్టెలతోపాటు వరి గడ్డిని కాల్చుడం వల్ల పర్యవరణానికి ముప్పు వాటిల్లడంతోపాటు ఆర్థికంగా నష్టపోతున్నారు. పత్తి కట్టెలను సేకరించి ఇంటికి తరలించి వంట చెరుకుగా వాడుకునే వారు. వరి గడ్డని రైతులు పశువులకు మేత కోసం ఉపమోగించే వారు. ఎండిన గడ్డిని కుప్పగా పెట్టి పశువులకు మేతగా వాడుకునే వారు. ప్రస్తుతం గ్రామాల్లో పశువుల సంఖ్య తగ్గడంతో చాలా మంది రైతులు వరి గడ్డని పొలం నుంచి తరలించకుండానే పొలాల్లోనే నిప్పు పెట్టి దగ్ధం చేస్తున్నారు. దీంతో ప్రమాదకర స్థాయిలో పొగ వెలువడుతోంది. అంతేకాక చుట్టు పక్కలకు సైతం మంటలు వ్యాపించి అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.క్లోరో ఫ్లోరో కార్బన్స్ విడుదల...పొలంలోని వరి గడ్డని కాల్చడం వల్ల క్లోరో ఫ్లోరో కార్బన్? (సీఎఫ్?సీ) విడుదల అవుతుందని పర్యవరణ వేత్తలు అంటున్నారు. క్లోరో ఫ్లోరో కార్బన్?తో పర్యవరణానికి పెనుముప్పుగా భావిస్తున్నారు. వాస్తవానికి వరి పండిస్తున్న ప్రాంతాల్లో మిథేన్? గ్యాస్? వెలువడుతుంది. మిథేన్? గ్యాస్? వర్యవరణానికి ముప్పుగా భావిస్తున్న నేపథ్యంలో రైతులు వరి గడ్డి, పత్తి కట్టెలు కాల్చడం వల్ల వస్తున్న కాలుష్యంతో మరింత ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కాల్చడం వల్ల పర్యవరణంతోపాటు పంటలపై ప్రభావం చూపుతుందని అగ్రికల్చర్? ఆఫీసర్లు అంటున్నారు. పంట పొలాల్లో మంటలు వేయడం వల్ల భూ భౌతిక పరిస్థితులు పూర్తిగా మారి పోయి భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతాయని హెచ్చరిస్తున్నారు.ఆర్థికంగాను నష్టం?రైతులు అవగాహన లేక వరి గడ్డి, పత్తి, కంది కట్టెలను పంట పొలాల్లో కాల్చడం వల్ల భూసారం తగ్గడంతోపాటు పలువురు రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. ఎండకాలం కావడంతో గడ్డి, పత్తి, కంది కట్టెలు కాల్చుతున్న సమయంలో మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. ఇలా వ్యాపించిన మంటలతో కరెంట్? మోటర్లు, వైర్ల, పైప్?లైన్లు కాలిపోతున్నాయి. విలువైన వస్తువులు కాలిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రోడ్ల వెంట వ్యాపిస్తున్న మంటలతో హరితహారంలో నాటిన మొక్కలు సైతం చనిపోతున్నాయి.అవగాహన సదస్సులేవి..?పర్యవరణ పరిరక్షణతోపాటు భూ భౌతిక స్థితిగతులను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం గతంలో పంట పొలాల్లో మంటలు పెట్టొద్దని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రాల్లోని అగ్రికల్చర్? ఆఫీసర్లతో అమలు చేయించాలని పేర్కొన్నది. జిల్లాలో ఎక్కడా అగ్రికల్చర్? ఆఫీసర్లు రైతులకు పంట పొలాల్లో మంటలు పెట్టొద్దని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. రైతులకు అవగాహన లేకపోవడంతో పంట పొలాల్లో మంటలు వేయడం వల్ల అనేక నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా అగ్రికల్చర్? ఆఫీసర్లు చొరవ తీసుకొని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు పర్యవరణవేత్తలు కోరుతున్నారు



## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ పీసీసీ రాష్ట కార్యదర్శి స్కైలాబ్ నాయక్

దామరచర్ల మండలం.మే 1.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్ పాల్గొని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికమైతున్న తరుణంలో ఇలాంటి చలివేంద్రాలు ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని నిర్వాహకులను అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ నందిని రవితేజ,మోలివేస్,సత్యనారాయణ,సుబ్బయ్య,మాజీ సర్పంచ్ బాబు,మాజీ ఎంపిటిసి గురవయ్య,నాగేశ్వరరావు,జై రాజు తదితరులు పాల్గొన్నారు

## మేడే సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మెంబర్ గుగులోతు కమలాబాయి



ఎల్కతుర్తి మే 1 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో కార్మి కుల దినోత్సవం సందర్భంగా, జాతీయ, అధ్యక్షులు డాక్టర్ సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు వరంగల్ జోన్ చైర్మన్ బుర్ర రమేష్ ఆదేశాల మేరకు గ్రామ పం చాయతి పరిశుద్ధ కార్మికులకు.వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మిక, కర్షక, సోదరీ, సోదరీ మణులకు మేడే శుభాకాంక్షలు తెలుపుతూ. అరటి పండ్లు పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది.గుగులోత్ కమలబాయ్ (చైర్మన్ )మహిళా వింగ్. వరంగల్ డివిజన్. కమిటీ కార్యవర్గ సభ్యురాళ్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్. ఎన్ హెచ్ ఆర్ సి కమల బాయ్ మాట్లాడుతూ మహిళలకు ఏ రకమైన ఎలాంటి ఇబ్బందులు వచ్చిన మమ్మల్ని సంప్రదిస్తే వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు

## పదవ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వరావుపేట పట్టణ ఎంపీటీసీ తెలంగాణ దిశా కన్వీనర్ వేముల భారతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట మండల పరిధిలో ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి రాష్ట్రవ్యాప్తంగా మంచి ఫలితాలు సాధించారని మన జిల్లా పరంగా చూసుకుంటే అత్యధికంగా నూరుకి నూరు శాతం విజయం సాధించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని కాంగ్రెస్ ఎంపీటీసీ వేముల భారతి అన్నారు విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనపరచడంలో కీలకపాత్ర పోషించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ముఖ్యంగా అశ్వరావుపేట గురుకుల విద్యాలయాలు ఆశించిన దానికంటే ఎక్కువగా విజయం సాధించడం పిల్లల పట్ల క్రమశిక్షణను వహించి వారి బంగారు భవిష్యత్తుకు పాటలు వేయడం అభినందనీయమని ఆమె తెలియజేశారు రానున్న రోజుల్లో పిల్లల జీవితాల్లో సంచలనాత్మక విజయాలు చేకూరాలని ఆమె ఆకాంక్షించారు



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

జన్నారం జనసముద్రం న్యూస్:ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామ బిజెపి పార్టీ ఇంచార్జ్ సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి కళ్లెం తిరుపతిరెడ్డి బి అర్ ఎస్ పార్టీకి చెందిన లోత్రొ తాజా మాజీ సర్పంచ్ నర్సింగరావు. టి జీ పల్లె గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కుదురు వెంకన్న ఇంధన్ పల్లి గ్రామానికి చెందిన కూచాడి కమలాకర్ రావు. జన్నారం మండల బంజారా సంఘం అధ్యక్షులు అజ్మీర భీమ్లాల్ నాయకత్వంలో తన అనుచరులు సుమారు 50 మంది తో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి గౌరవ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్. మేకల మాణిక్యం. పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్. సయ్యద్ ఇసాక్. మచ్చ శంకరయ్య. గుర్రం మోహన్ రెడ్డి. ముత్యం రాజన్న. సయ్యద్ పసివుల్లా. మామిడిపల్లి ఇందయ్య.దూమల్ల రమేష్. టేకుమట్ల పంకజ. మున్ను. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదం రాకేష్. గొర్రె మహేష్ యాదవ్. షాకీర్ అలీ. రాహుల్ యాదవ్. అబ్దుల్ ముజ్జు. ననేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## పెళ్లిరోజు బీదలకు నిత్యావసర సరుకులు అందజేత




జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :1 లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర పాస్ట్ కార్యదర్శి లయన్ పగిడిమర్రి సత్యమూర్తి-సుమతి దంపతులు తమ 38వ పెళ్లిరోజు సందర్బంగా దేవరకొండ గాంధీ నగరు నివాసి బీదకుటుంబంనకు 25 కిలోల బియ్యం నిత్యావసరం సరుకులు అందజేసినారు. మరియు వారి మధ్య తమ పెళ్లిరోజు వేడుక నిర్వహించుకున్నారు. ఈ సందర్బంగా దంపతులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించినం మిత్ర క్లబ్ వారికి ధన్యవాదములు తెలిపారు. లయన్ మిత్ర సభ్యులు తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, పిల్లల శుభాకార్యక్రమాల సందర్బంగా బీదలకు సహాయం చేయడం ఎంతో సంతోషాకరమైన విషయం, మానసిక ఆనందం పొందవచ్చు అని మిత్ర అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి లయన్ అంకం చంద్రమౌళి, లయన్ కూరెళ్ల కృష్ణాచారి, లయన్ మాకం మహేష్ మరియు జోన్ చైర్మన్ లయన్ చెరిపల్లి జయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ చెరిపల్లి యల్లయ్య తదితరులు పాలుగోన్నారు.



## ఐ ఎన్ టీ యు సి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :1 దేవరకొండపట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపం వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్బంగా ఐ ఎన్ టీ యు సి నియోజక వర్గ అధ్యక్షులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మిక సోదరుల అలుపెరగని శ్రమ వెలకట్టలేనిది,వారు చిందించే చెమటతోనే ఈ ప్రపంచం అంచెలంచెలుగా పైకి ఎదుగుతోంది అన్నారు.నిరంతరం సమాజహితమే పరమావధిగా కష్టించే కార్మిక సోదరులందరికీ మరొక్కసారి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా జితేందర్ రెడ్డి ,గుత్తా అమిత్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పి ఎ సి ఎస్. చైర్మన్లు జాలె నర్సింహా రెడ్డి, దూదిపాల డాక్టరు. వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్,మాజీ ఏ ఎమ్ సీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,చందంపేట జడ్ పి టి సి నేనావత్ బుజ్జి లచ్చిరాం నాయక్,బిక్కు నాయక్,పాప నాయక్, ఐ ఎన్ టీ యు సి నాయకులు నరోజు సైదాచారి,సారమ్మ, యాదగిరి,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి

### మెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తల తీసుకోవాలీ.

### ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కూలి పనులకు వెళ్లే వాళ్ళు ఉదయం 6.00 ల నుండి 11.00 గంటల లోపు ముగించాలి.

### ఓరి కొయ్యలకు మంటలు పెడితే చట్టరీత్యా బాధ్యతలు తీసుకోవాలి



మునగాల మండల ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 1 సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో ఎండల తీవ్రత పై సమావేశం నిర్వహించనైనదిముఖ్యంగా రాబోవు వారం రోజులు మన జిల్లాలో ఎండ తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప. బయటకు రావద్దు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు ప్రెగ్నెన్సీ వాళ్ళు ఏట్టి పరిస్థితిలో బయటకు రావద్దు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు ప్రజలకు ఎండ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విరివిరిగా తెలియపరచాలని సూచించ నైనది అదేవిధంగా ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కూలి పనులకు వెళ్లే వాళ్ళు ఉదయం 6.00 కు మొదలు పెట్టాలి. 11.00 లోపు కచ్చితంగా ముగించాలి. అదేవిధంగా కొందరు వరి పంటలు కోసిన తర్వాత అట్టి వరికొయ్యలకు మంటలు పెట్టే సందర్భంలో హరితహారం చెట్లు కూడా తగలబడుతున్నవి. కావున అలా ఎవరు చేసినా చట్టరీత్యా బాధ్యులు అవుతారని తెలపనైనది. ఇట్టి విషయంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్. ఎంపీడీవో, ఎస్సై, ఏవో, ఎంఓ, ఏపిఎం, ఎస్ యు పి డి టి, RL లు పాల్గొన్నారు

# తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కార్నర్ మీటింగ్

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తుంగతుర్తి ప్రతినిధి మే 1 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కార్నర్ మీటింగ్ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే భువననగిరి ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రాన్ని గత పదేళ్ళు లూటీ చేసి అక్రమంగా సంపాదించిన జగదీష్ రెడ్డిని జైలుకు పంపిస్తా... అని సవాల్ విసిరాడుభూ కబ్జాలు, యాదాద్రి పవర్ ప్లాంట్, ఇసుక దందా, కలెక్టరేట్ నిర్మాణంలో వేల కోట్లు అక్రమంగా సంపాదించిన వ్యక్తి జగదీష్ రెడ్డిపై మాటల యుద్ధం చేశారుఇంట్లో కిరాయి ఉండే వ్యక్తికి ఇన్ని కోట్లు ఎక్కడినుంచి వచ్చాయి అంటూ ధ్వజమెత్తిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి...వచ్చే సంవత్సరం బతుకమ్మ పండుగ కవిత జైల్లో ఆడుతుంది...తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుంది.... కొనియాడారుఇప్పుడు రాష్ట్రంలో పేదోళ్ల రాజ్యం వచ్చింది... ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం...ఈ ప్రాంత బిడ్డ అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ధీమా వ్యక్తం చేశారు తుంగతుర్తి:- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి కోట్లాది రూపాయలు సంపాదించిన జగదీష్ రెడ్డిని జైలుకు పంపిస్తానని మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. లిక్కర్ స్కామ్ లో కవిత ఇరికి ఇప్పుడు జైల్లో బతుకమ్మ ఆడుతుందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో.... తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బాలమణి తుంగతుర్తినియోజకవర్గ ఇన్చార్జ్ గుడిపాటి నరసయ్య అనురాధ కిషన్ రావు దొంగరి గోవర్ధన్ పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తలారా అధైర్య పడకండి.... అండగా ఉంటా

### తుంగతుర్తి కి నా జీవితం అంకితం

### మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్



తుంగతుర్తి ప్రతినిధి మే 1 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల సన్నాహక సమీక్ష సమావేశంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం తుంగతుర్తి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి దానిని ఉద్దేశించి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ.... టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పంట పొలాలు సస్యశ్యామలంగా ఉండేవని మండుటెండల్లో ముత్తడి దునికేదని రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మిషన్ భగీరథ మిషన్ కాకతీయ మంచి మంచి పథకాలు పెట్టి ప్రతి ఒక్కరికి వాటి యొక్క ప్రతిఫలాలు అందాయని తెలియజేశారు కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలని ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా ప్రజలకు అందట్లేదని తెలియజేశారు సీఎం రేవంత్ రెడ్డి తను నోటికి వచ్చినట్టు మాట్లాడడం సబబు కాదని ఆ పదవికి విలువను పోగొడుతున్నాడని ఎద్దేవా చేశారు టిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండండి నేను ఇక్కడే ఉంటా మీ ప్రతి సమస్యను పరిష్కార మార్గంలో తీసుకువెళ్తానని తెలియజేశారు నేను ఎమ్మెల్యేని అయినా కాకపోయినా నా జీవితం ఈ తుంగతుర్తి ప్రజానీకానికి అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో... రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం దొంగరి శ్రీను దుర్గయ్య గోపగాని శ్రీను గుణ గంటి సంతోష్ మల్లెపాక వెంకన్న తడకమల్ల రవికుమార్ మల్లికార్జున్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నేత ,సుకినే సంతాజీ గారి జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ మే1:మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజీ గారి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాజి కేక్ కట్ చేసిన అనంతరం కార్యకర్తలకు,మహిళలకు, వృద్దులకు, స్వీట్స్ మరియు పండ్లు పంపిణి చేశారుఈ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రాసేన రెడ్డి, ఎస్సి సెల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప వెంకటేష్, నాయకులు పాక రమేష్,బొళ్లేపోగు రమేష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల చైతన్య బాబు, హింగే శ్రీకాంత్, జగన్ అంబాల, సుమన్ గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొని సంతాజి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



జన సముద్రం న్యూస్ మునగాల మండల ప్రతినిధి మే 1 మునగాల:- ఎనిమిది గంటల పని దినానికై 1886 మే 1 పోరాడి హక్కులు సాధించారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. బుధవారం మేడే సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో కార్మికులు సిఐటియు జెండాను ఎగరేయడం జరిగినది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ అమెరికా చికాగో నగరం హే మార్కెట్ లో లక్షలాదిమంది కార్మికులు రోజుకి 18,20,గంటలు పని చేయిస్తున్న కంపెనీల యజమానులకు వ్యతిరేకంగా 8 గంటల పని దినానికై పోరాటం కొనసాగించి హక్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు, జానయ్య, మైసయ్య సాలయ్య శీను, నాగయ్య, రవి, సుందర్, భవన నిర్మాణ కార్మికులు, దస్తగిరి,సైదా, నాగరాజు, ఆంజనేయులు, జిపి కార్మికులు, ముత్తయ్య, రాజు,వెంకన్న, వెంకటయ్య, పెయింటింగ్ కార్మికులు లింగయ్య, రమేష్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు



## ఏ ఐ టి యు సి ఆధ్వర్యములో ఘనంగా మేడే వేడుకలు ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ రాజారావు

తుంగతుర్తి ప్రతినిధి మే 1 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం 138 వ మేడే వేడుకలు అన్నారం, వెంపటి, గొట్టిపర్తి, వెలుగు పల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గుగులోతు రాజారాం జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.మేడే స్ఫూర్తి తో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గూగులోత్ రాజారామ్, జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్యామ్ సుందర్ లు పిలుపునిచ్చారు.ఆనాడు చికాగో నగరం లో పని గంటలు తగ్గించాలని ఎంతో మంది రక్తాన్ని చిందించారని అన్నారు. ఆ పోరాట పటిమ తో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాల పై మేడే స్ఫూర్తి తో ఉద్యమించాలని అన్నారు.మూరగుండ్ల లక్ష్మయ్య మాట్లాడుతూ.. కార్మికులందరూ ఐక్యగా ఉండి తమ హక్కుల సాదన ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమము లో ఏ ఐ టి యు సి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి,నాయకులు పాల్వాయి పున్నయ్య, ఎల్లయ్య, నర్సయ్య, యేసు, లక్ష్మయ్య, ఉస్సేన్, రాజు, లింగమల్లు, శంకర్, తదతరులు పాల్గొన్నారు.

# కార్మికుల లోకం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి

**138 ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే లో అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ**

**ఏఐటీయూసీ రైల్వే కోడూర్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం గంగాధర్, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పోకూరు మురళి**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-మే 1 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీ నందు1/5/2024న:-ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ మరియు మంగంపేట త్రివేణి ప్రైవేట్ మైనింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి కార్మికులను ఉద్దేశించి కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ,ఎం గంగాధర్, పోకూరు మురళి మాట్లాడుతూ 138 ప్రపంచ కార్మికుల దినోత్సవం లక్షల మంది కార్మికుల బలిదానంతో కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినాలను సాధించడం కోసం బలమైన గొంతుక ఎర్ర జెండా అని "మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమ కార్యాచరణ దిశగా అమెరికాలోని చికాగో నగరంలో సమ్మె ఉద్యమంలో కార్మికుల వేలాది సంఖ్యలో 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని 1886, మే1న లక్షలాది మంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో వేలాది మంది కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో వందలాది కార్మికులు చనిపోయారు.ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ,నిరసన కార్యక్రమాలు చేపట్టడం.1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజు కి కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్ గా.ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో కార్యక్రమాలు జరిగాయి.షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం తో ప్రపంచంలోని కార్మిక లోకమంతా ప్రపంచవ్యాప్తంగా మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుంది. రానున్న రోజుల్లో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులను పరిపాలనలోకొస్తున్న ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సంఘటిత అసంఘటిత కార్మికులందరూ ఏకతాటిపై వచ్చి మరో చికాగో ఉద్యమాన్ని శ్రీకారం చుట్టాలని కార్మికులకు ఉద్దేశించి మే డే సందర్భంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కార్మికులకు పిలిపించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మునిశేఖర్ ,వడ్డీ లక్ష్మీనారాయణ, జి.దినేష్,నాగార్జున తుమ్మల కృష్ణ చైతన్య, రామచంద్రయ్య, త్రివేణి నాయకులు కలిసిట్టి నాగరాజు, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, సిద్దేశ్వర ఏపీఎండీసీ మణికంత, మనోజ్ పి.సురేష్, భాను ప్రకాష్, పార్ల కిషోర్, సాయి సుబ్రహ్మణ్యం, బాలసుబ్రమణ్యం, సలీం, మహబూబ్ బాషా, నాదారవల్లి ,

# ట్రాన్స్ఫార్మర్ బిగించారు... రెండు నెలలుగా కనెక్షన్ ఇవ్వడం మరిచారు

**కనెక్షన్ ఇచ్చే పరికరాలు లేక బిగించలేకపోతున్నాం... అని తెలియజేసిన "ఏ ఈ చలపతిరావు"**

**పిట్టలదొర చెప్పే మాటలు..! పాలక పక్ష నాయకులు చెప్పే మాటలు... గుడ్డలో నీళ్లు పోసి ఉట్టి పైన పెట్టినట్లుగా ఉంది... వీళ్ళు చేస్తున్న గారడీ మాటలు... అంటున్న ప్రజలు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- మే 1 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలో చిట్వేల్ మండలంలోని ఆసుపత్రి ఆవరణలో రెండు నెలల క్రితం నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ బిగించారు. అధిక లోడు కారణంగా నూతనంగా ట్రాన్స్ఫార్మర్ బిగించి రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ కనెక్షన్ ఇవ్వలేదు. చిట్వేలి విద్యుత్ శాఖ ఏఈ చలపతిని వివరణ కోరగా పరికరాలు లేక ట్రాన్స్ ఫార్మర్ కు కనెక్షన్ ఇవ్వలేదని తెలిపారు. తక్కువ కరెంటు రావడంతో హాస్పిటల్లోనూ గరుగుపల్లి పోయే రూట్ లో ఉన్నటువంటి చాలా ఇండ్లలో ఫ్రిజ్, ఫ్యాన్లు, టీవీలు కాలిపోతున్నాయని, ఈ ఎక్కువ తక్కువ కరెంటు వల్ల మేము చాలా నష్టపోతున్నామని.... పట్టించుకునే నాధుడే లేదని, ఇక్కడ ప్రజలు గ్రామస్తులు తెలిపారు.. మమ్మల్ని ఇంత చిన్నచూపు చూస్తున్న నాయకులకు మేమంటూ ఏంటో ఈ నెల 13వ తేదీన నాయకులకు, మా సత్తా ఏంటో చూపిస్తాం.. అంటూ ఆక్రోసంతో ,బాధపడుతూ, వాలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ తెలియజేశారు.

# వాడ వాడల మేడే సంబరాలు- పలుచోట్ల ఎర్ర జెండా ఆవిష్కరణ - సి.పి.ఎం. పార్టీ



జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ : 1 మే 2024. రిపోర్టర్. పి. వేణుగోపాలరావు. పాచిపెంట మండల కేంద్రంలో అంతర్జాతీయ కార్మికు దినోత్సవం సందర్భంగా పాచిపెంట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో, జూనియర్ కాలేజీ ఆవరణలో రెండు చోట్ల ఎర్రజెండాను ఆవిష్కరణ జరిగింది. జూనియర్ కాలేజీ ఆవరణలో శ్రామిక మహిళా నేత అంగన్వాడీ వర్కర్స్ అండ్ పేపర్స్ యూనియన్, సి.ఐ.టి.యు పాచిపెంట ప్రాజెక్ట్ కార్యదర్శి కే. పార్వతీదేవి జండా ఆవిష్కరణ చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ వద్ద జరిగిన ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మండల నాయకులు, ఆటో కార్మిక సంఘం నేత చింత పోలిరాజు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పార్వతీదేవి మాట్లాడుతూ శ్రామిక మహిళలు వెట్టిచాకిరికి గురవుతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇచ్చి సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవించాలని మహిళపై వేధింపులు మానుకోవాలని మహిళలను గౌరవించినప్పుడే సమాజం బాగుపడుతుందని మొట్టమొదట పని గంటల కోసం పోరాటం చేసింది మహిళలనే తెలిపారు. సికాగో నగరంలో చిందిన రక్తం కార్మిక వర్గానికి విముక్తి కలిగించిందని ఇప్పటికైనా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడి ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మూసి ఉన్న పరిశ్రమలు తెరిపించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. సి.ఐ.టి.యు మండల నాయకులు చింత పోలిరాజు మాట్లాడుతూ పరిశ్రమలు మూత కారణంగా కార్మికులు చల్లా చెదిరి భద్రత లేని బతుకులు బతుకుతున్నారని ఇప్పటికైనా జూట్ మిల్లు, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించాలని పని భారం తగ్గించాలని మరలా కార్పొరేట్ చేతుల్లోకి కంపెనీలు వెళ్లిపోతున్నాయని వెట్టిచాకిరి పెరిగిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అదాని, అంబానీ సేవలో ముని గిపోయి కార్మిక వర్గానికి తీరని హాని చేస్తున్నారని అత్యంత హానికరమైన విధానాలను చేస్తూ అదాని,అంబానీ ల అభివృద్ధి దేశం అభివృద్ధి అని చెప్తున్నా మోడీకి కార్మిక వర్గం గుణపాఠం చెప్పాలని చికాగో నగరంలో జరిగిన పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం కధం తొక్కి కార్మిక చట్టాలను పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడు కోవలసిన బాధ్యత ఆందరిపైన ఉందని అన్నారు. ఈ అంగనవాడి, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మి కులు, రైతు సంఘం నాయకులు బోను గౌరు నాయుడు, గోలి రామారావు పాల్గొన్నారు.


# గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి సైన్యం

**ఐదు మండలాల్లో ఉన్నటువంటి... కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఒకే తాటిమీద నడవడం**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- మే1 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లారైల్వే కోడూరు నియోజకవర్గంలో, కోడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరిన , కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ ఈ కార్యక్రమంలో, అంబేద్కర్ నగర్ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జనసేనలో చేరుతున్న మహిళలను కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన "అన్నపూర్ణా దేవి ముక్క వరలక్ష్మి వారు".ఓబులవారిపల్లి మండలం మంగంపేట %==%3 (అయ్యపురెడ్డిపల్లి) గ్రామంలో ఎన్నికల ప్రచారం నర్వహించిన ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు , మరియు ముక్క రూపానంద రెడ్డి వారి పెద్ద కోడలు రిషిక రెడ్డి , డేర్ అండ్ డైనమిక్ రెబల్ తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి తెలుగు యువతి శిరీష రెడ్డి వారు పాల్గొన్నారు...తదనంతరం టీడీపీ పార్టీ లో చేరిన లావునూరి నారాయణ వారి సతీమణి, శుభాషిణి మరియు లావునూరి వెంకట సుబ్బమ్మ జనసేన కండువా వేసుకొని పార్టీలో గ్రామ పెద్దల సమక్షంలో ముక్కా వరలక్ష్మి గారి ఆధ్వర్యంలో చేరడం జరిగింది.

# 63వ బూత్ లో జరిగిన కంభంపాటి అనిల్ కుమార్ పుట్టినరోజు వేడుకలు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 30, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలోని 63 బూత్ లో తెలుగుదేశంపార్టీ యువ నాయకులు కంభంపాటిఅనిల్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు ఎస్కే జానీ భాష, పత్తిపాటి నాగేంద్ర, వేముల మంగమ్మ మరియు టీడీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



# కారంపూడి లో కొనసాగుతున్న జూలకంటి శోభారాణి ఎన్నికల ప్రచారం



జనసముద్రంన్యూస్, మే1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.కారంపూడి లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి ఇంటింటికి ఎన్నికల ప్రచారం బుధవారం కొనసాగింది. ఈ ప్రచార కార్యక్రమం సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను , ఎన్డీయే కూటమి మంగళవారం ప్రకటించిన మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 68వ బూత్ లో జరిగిన బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం


జనసముద్రంన్యూస్, మే1, పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలోని 68వ బూత్ లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ఇంటింటికి తిరిగి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించడ జరిగింది . ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపద సృష్టికర్తకు సలాం

జనసముద్రం న్యూస్. రిపోర్టర్. పి.వేణుగోపాలరావు. మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్స వంసంపద సృష్టికర్తలఎనిమిది గంటల పని హక్కుసంఘం, సమ్మె హక్కులుమరెన్నో సాధనకుపోరుబాట నేర్పిన చరిత్ర,నేడు మోదీ ప్రభుత్వంహక్కులు హరింపుకార్మిక చట్టాల రద్దుపన్నెండు గంటల పనిశాశ్వత ఉద్యోగాల నిలిపివేతఉద్యోగ భద్రత లేని వ్యవస్థ కాంట్రాక్టు పద్ధతి సర్వవ్యాపితంప్రభుత్వ సంస్థల విధ్వంసందోపిడిదార్లకు దాసోహంనీ శ్రమ సంపద కార్పొరేట్లకు,కోటి మంది స్కీం వర్కర్లతో వెట్టి చాకిరీశ్రామిక మహిళల వివక్షతసమాన పనికి సమాన వేతనం లేదుసుప్రీం కోర్టు తీర్పుఅమలుకు నిరాకరణఅసంఘటిత రంగ కార్మికుల వెతలుకనీస వేతనాలు లేవుసాంఘిక సంక్షేమం లేదు, ఈ రోజు వాడిదే కావచ్చు కానీ అంతిమ విజయం నీదే శ్రమ లేనిదే మనిషి పుట్టుకే లేదుశ్రమను గౌరవించని వారు చరిత్రహీనులేశ్రామికుడు లేనిదే సంపద సృష్టే లేదుసంపద లేనిదే సమాజాభివృద్ధి లేదు, ఆ సంపద పంపిణీయే నేడు అసమానంచేయాలి దానిని సమానంనీ వాటా లాక్కోవాలపోరుబాటే మార్గం ఐక్యతే ఆయుధం, నీ హక్కులు హరించినోడి నిన్నిబ్బందులు పెడుతున్నోడికి నీ పోరాటాలు అణచేస్తున్నోడికిదోపిడీగాళ్ళ పక్షం చేరినోడికికులం మతం పేరుననీ ఐక్యతను చీల్చేస్తున్నోడికిఆడి పంచన చేరినోళ్లకి, నీ ఓటుతో జవాబు చెప్పాలఇంటికి పంపాలనీ చైతన్యం చూపాలనీ సత్తా చాటాలఎర్ర జెండా నీడన చేరాల. ఎ. అజ శర్మ 01.05.2024మేడే సందర్భంగా ఆజశర్మ కార్మిక సోదరుల కోసం చెప్పిన చిన్న కవిత్వం.



# ముస్లిం మైనారిటీలను మోసం చేసిన జగన్



జనసముద్రంన్యూస్, మే1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని ముస్లిం మైనారిటీ నాయకులు అన్నారు. బుధవారం మాచర్ల పట్టణంలోని 28,29వ వార్డులో ఇంటింటికి జూలకంటి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీల కొరకు మేనిఫెస్టోలో చేర్చిన అంశాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి హయాంలో దుల్హన్ పథకం ద్వారా ఎటువంటి నిబంధనలు లేకుండా 50వేల ఆర్థిక సహాయం చేశారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దుల్హన్ పథకంతో పాటు అనేక పథకాలను అటకెక్కిచ్చారని విమర్శించారు. ఎన్నికల సమయం దగ్గర పడటంతో దుల్హన్ పథకాన్ని ప్రవేశపెట్టి ముస్లిం మైనార్టీ సమాజంలో అలవికాని నిబంధనలు పెట్టారని ఆరోపించారు. ముస్లిం మైనార్టీలకు పట్టణాలలో ఈద్గాలకు కబ్రస్తాన్ల కు స్థలాలు కేటాయిస్తామని, మసీదుల నిర్వహణకు ప్రతినెల 5000 ఇస్తామని హజ్ యాత్రలకు వెళ్లే ముస్లింలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని మేనిఫెస్టోలో చేర్చటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ ,పటాన్ బాబు ఖాన్, జబ్బర్ ,పటాన్ బద్రు ,సైఫుల్ల యూత్ మస్తాన్ ,బొజ్జ కాలేషా వలి ,ముట్కూరు సుభాని, సైదులు, అక్బర్, మదీన్, ఇసుక బాబు, మైన మస్తానా ఖాజా ,ఫిరోజ్ జాకీర్, తెలుగుదేశం పార్టీ ముస్లిం, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గుండె ఆపరేషన్ చేయించుకున్న టీడీపీ కార్యకర్త ని పరామర్శించిన జూలకంటి శోభారాణి

జనసముద్రంన్యూస్,మే1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,కారంపూడి. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న టీడీపీ కార్యకర్త సైదా ని మాచర్ల ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది . ఆమె వెంట కారంపూడి పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మరియు పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కారంపూడి లో కొనసాగుతున్న జూలకంటి నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచారం



జనసముద్రంన్యూస్, మే1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. నియో జకవర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు జూలకంటి నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచారం కారంపూడి లో కొనసాగుతోంది. ఈ ప్రచార కార్యక్రమం సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు . రాష్ట్ర అభివృద్ధి , నియోజకవర్గం అభివృద్ధి అనేది టీడీపీతోనే సాధ్యమని , కావున మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే గా జూలకంటి బ్రహ్మారెడ్డి ని , రాష్ట్ర ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సత్తు మస్తాన్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన యాగంటి

జనసముద్రంన్యూస్, మే1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. మాచర్ల పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ సత్తు సాహెబ్ తమ్ముడైన సత్తు మస్తాన్ బుధవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తోపాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏలూరు జిల్లా మెడికల్ కాలేజీ నందు 138వ మే డే కార్యక్రమం జరిగినది



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 1ఈ రోజు 138 వ మే డే సందర్భంగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు డి.లక్ష్మణమూర్తి అధ్యక్షతన మేడే దినోత్సవని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులంతా కలిసి ఉంటే మన హక్కులు మనం కాపాడుకోవచ్చని ఆయన కొనియాడారు.అనంతరం కామ్రేడ్ కె.కృష్ణమాచార్యులు మాట్లాడితు గతంలో 8 గంటల పనిదినం కోసం చికాగో నగరంలో జరిగిన ఉద్యమ ఫలితం ఈ రోజు మే డే ని నిర్వహించుకొంటు న్నామని, ఆరోజు ఎందరో మహానుభావులు రక్తం చిందించి ప్రాణ త్యాగం చేస్తూ వారి వంటి మీద ఉన్న చొక్కాని రక్తంలో తడిపి దానిని జెండగా పెట్టులోవలని,ఆనాటి నుండి ఉద్యమకారులను కామ్రేడ్ అనే పిలుపుతో పిలుచుకొంటు ఎర్ర జండను పట్టుకొని ఉద్యమిస్తున్నామని ఆయన కొనియాడారు.అనంతరం ఏలూరు ప్రభత్వ ఆసుపత్రి సూపరటిండెంట్ ఆగ్నేస్ విజయ మాట్లాడుతూ కార్మికుడు కష్టపడి పనిచేసి ముడిసరుకు ఇస్తే మనం ఈ రోజు దానిని అనుభవిస్తున్నామని,ఒక్క బంగారం తియ్యలన్న ,వజ్రాలు తియ్యలన్న కూడా కార్మికుడి కష్టం వల్లనే అని అలాంటి కార్మికులు లేనిదే ఏమి లేదని కాబట్టి అందరూ కార్మిక ,కర్షకులను గౌరవించాలని మాట్లాడారు.ఆసుపత్రి ఆర్.ఎం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు అందరూ మీ విధినిర్వహణలో బాధ్యతగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని 8గంటల పని,8 గంటల విలాసం,8 గంటల విశ్రాంతి గా ఉన్న సమయంలో కార్మికులంతా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం మేడే జెండాను ఆసుపత్రి సూపరటిండెంట్ ఆగ్నేస్ విజయ చేతుల మీదుగా మరియు ఆసుపత్రి ఆర్.ఎం ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు త్రిమూర్తులు, రేడియాలజిస్ట్ ఎం.రవికుమార్, ఆసుపత్రి వైద్యులు,స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్స్,ఎం.ఆర్.ఐ స్కానింగ్ సిబ్బంది,నర్సింగ్ సూపరటిండెంట్ గ్రేడ్ 1,గ్రేడ్ 2,గ్రేడ్ 3 ,హెడ్ నర్సులు,స్టాఫ్ నర్సులు,ఎఫ్.ఎన్. ఓస్, ఎం.ఎన్. ఓస్ ఇంచార్జ్ హరిబాబు, సిబ్బంది,శానిటేషన్ మరియు సెక్యూరిటీ ఇంచార్జ్ దత్తు,రాజు ,విజయ,సెక్యూరిటీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు హమాళీ వర్తక సంఘం యూనియన్ ప్రెసిడెంట్ రెడ్డి అప్పల నాయుడు గారి ఆధ్వర్యంలో ఏలూరులో ఘనంగా అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం (మే డే) వేడుకలు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 1.హమాళీ వర్తక సంఘం యూనియన్ ప్రెసిడెంట్, ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు గారి ఆధ్వర్యంలో 138 వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం (మే డే) వేడుకలను స్థానిక మార్కెట్ యార్డ్ లోని ఐఎఫ్టియు కార్యాలయం వద్ద, ఏలూరు వన్ టౌన్ మార్కెట్ సెంటర్ లోనూ, హమాళీ కాలనీలో,చెంచుల కాలనీ సెంటర్ లో, మేదర్ల కాలనీ లో, ఆశ్రమం హాస్పిటల్ హైవే లో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ సందర్భంగా హమాళీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ , ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కార్మికులు కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా,పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితం అవ్వాలని ప్రతిజ్ఞ చేశారు.. ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో, పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయని అన్నారు..వేతనాలు, బోనస్,పింఛన్లు కోతకు గురవుతున్నాయని, పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారని,కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోందన్నారు..ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే,మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని, ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శన మన్నారు.. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు),ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, హమాలీ వర్కర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో అభివృద్ధిలో రాష్టం అగ్ర పదాన ఉంటే-జగన్ పాలనలో గంజాయి విక్రయాలు మైనింగ్ మాఫియా,ల్యాండ్ మాఫియాలతో అగ్ర పదాన నిలుస్తుంది- నందమూరి రామకృష్ణ





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.01 మా కుటుంబానికి ఎంతో ప్రత్యేక మైన గుడివాడలో టిడిపి జెండా ఎగరాలిప్రజలందరూ ఎన్డీఏ కూటమి అధికారంలకు ఓట్లు వేసి,మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలిగుడివాడలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ ఎన్నికల ప్రచారం. ఎంపీ వల్లభనేని బాలశౌరి - టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాముతో కలిసి నందివాడ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రామకృష్ణ. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలంటూ- జొన్నపాడు - పుట్టగుంట-పెదలింగాల-గ్రామాల్లోఓటర్లను అభ్యర్థించిన రామకృష్ణ. నందమూరి రామకృష్ణ పాయింట్స్ అన్న ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన గుడివాడ గడ్డపై ప్రచారం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రజలందరూ మాకు కుటుంబ సభ్యులతో సమానమే. వైసీపీ ప్రభుత్వ దోపిడీలో నష్టపోతున్న ప్రజల కోసం,నేడు ప్రచారాన్ని ప్రారంభించాము. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటూ,వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారు.ప్రజల కోసం ఏదో చేస్తున్నామని చెప్పుకుంటున్న సీఎం జగన్,ప్రతిదానిపై పన్ను విధిస్తున్నారు.సంక్షేమ ప్రదాత అన్న ఎన్టీఆర్,సంక్షేమానికి మరో అర్థం టిడిపి అనేలా ఎన్టీఆర్,చంద్రబాబు పాలన సాగింది. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ప్రజల మంచి కోసం సంక్షేమాలు చేస్తే,జగన్ మాత్రం దోచుకోవడానికి పథకాలు వాడుకుంటున్నాడు. ఒక చేత్తో పది రూపాయలు ఇచ్చి-మరో చేత్తో వందలు-వేలు- నొక్కేస్తున్నారు.నిత్యావసరాలపై ఇష్టారీతిన అడ్డగోలు పన్నులు- విద్యుత్, ఆర్టీసీ బస్సు ప్రజలు వినియోగించే ప్రతిదానిపై చార్జీల మోత మోగిస్తున్నారు.ఐదేళ్ల రాక్షస పాలనలో వెనక్కి పోయి-అప్పుల పాలైన రాష్ట్రాన్ని చూస్తే ఎంతో బాధ కలుగుతుంది. మే 13న జరిగే పోలింగ్ లో ప్రజలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి- మన తలరాతను మార్చుకోవాలి.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు.ప్రజల మద్దతుతో మళ్ళీ తిరిగి దేశం గెలవడం ఖాయం.వెనిగండ్ల రాము పాయింట్స్మా అందరికీ ఇష్టమైన నందమూరి రామకృష్ణ తో కలిసి ప్రచారంలో పాల్గొనడం సంతోషంగా ఉంది.ఆయనకు మాట ఇస్తున్నాం,గుడివాడ గడ్డను టిడిపి అడ్డాగా మారుస్తాను. నందమూరి కుటుంబానికి జరిగిన అవమానాన్ని తుడిచేసేలా,అహంకారికి బుద్ధి చెబుతాను. 20 ఏళ్లుగా చెప్పిందే చెబుతున్నాడు తప్ప, ప్రజలకు సక్రమంగా త్రాగునీరు కూడా అందించలేని స్థితిలో ఉన్నాడు.ఒకటే సమస్య నీరుఐదేళ్లకు ఒకసారి కనిపించే అహంకారి మనకు అవసరమా,గుడివాడ ప్రజల కోసమే నా పోరాటమంతా. ప్రజల ప్రతినిధిగా మనకోసం నందమూరి రామకృష్ణ మన గుడివాడ వచ్చారు. మాట ఇస్తున్నాం నందమూరి కుటుంబానికి జరిగిన అవమాన్ని తుడిచేలా బుద్ధి చెబుతాం5ఏళ్ల పాటు చెందిన దోపిడీ సొమ్మును విసిరి, ఎన్నికలకు వచ్చిన కొడాలి నాని మళ్ళీ 5ఏళ్ల వరకు కనిపించడు.గుడివాడలో జరిగిన కొద్దిపాటి అభివృద్ధి ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి ఫలితమే.ఎంపీ వల్లభనేని బాలశౌరి కామెంట్స్కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇంటింటికి కుళాయి, మారుమూల గ్రామాలకు రోడ్లు వేయించే బాధ్యత నాది.ప్రజలందరూ మొదటి ఓటు గ్లాస్ పై రెండో ఓటు సైకిల్ పై నొక్కి గుడివాడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి,మండల టిడిపి అధ్యక్షుడు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,దానెటి సన్యాసిరావు,టిడిపి, జనసేన కమిటీల సభ్యులు,గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

### కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు .సిహెచ్.చంద్రశేఖర్ పిలుపు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :- మే 1 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో ఎండిఓ ఆఫీస్, వద్ద ఉన్న సిఐటియు జెండాను, 138వ మేడే సందర్భంగా సీనియర్ సిఐటియు కార్మిక నాయకులు, మోడీ సుబ్బరామయ్య, జెండాను ఆవిష్కరించారు. సిఐటియు మండల అధ్యక్షులు సి పుల్లయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. అమెరికా చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పని 8 గంటల నిద్ర, 8 గంటల విశ్రాంతి, కోసం పోరాటం చేశారని, విజయవంతంగా జరుగుతున్న సమ్మె విచ్ఛిన్నం చేయాలని, పాలకవర్గం, కాల్పులు జరిపి, 6 మందిని పొట్టన పెట్టుకుందన్నారు. వారి రక్తతర్పణతో ఏర్పడింది ఎర్రజెండా అన్నారు. కాల్పులకు నిరసనగాఏ నాలుగవ తేదీ హే మార్కెట్లో సమావేశ సందర్భంగా, పెట్టుబడిదారులు, బాంబులు వేసి, పోలీసు ని చంపారని, మరో సంవత్సరం నలుగురు కార్మిక నాయకులకు ఉరిశిక్ష విధించారని, వారి త్యాగ పలమే, అమరవీరుల సస్మరణ మే డే అన్నారు. కలకత్తాలో, మొట్టమొదట 8 గంటల పని కోసం రైల్వే సమ్మె చేశారన్నారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం! పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా పెట్టుబడుదాలకు అనుకూలంగా చేశారన్నారు. అందులో ఎనిమిది గంటలని 12 గంటలకు పెంచారన్నారు. ప్రభుత్వ సంస్థల ప్రవేట్ పరం చేస్తున్నారన్నారు. కనీస వేతనాలుఅమలు చేయడం లేదని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు కార్మికుల పేరుతో కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. రెగ్యులేషన్ కోసం, పోరాడాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. వేతనాలు పెంపు కోసం యస్మాలాంటి నిర్బంధంలో తట్టుకొని ప్రభుత్వం మెడలో వంచి సాధించుకున్నారని, మిగతా సంఘాలకు వారి పోరాటమే స్ఫూర్తి అని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, రైల్వే కోడూరు తాలూకా ఎన్జీవో సంఘం, అధ్యక్షులు, జేఏసీ చైర్మన్, పి. ఓబులేష్, మాట్లాడుతూ, వేతనాల కోసం, సమాన పనికి సమాన వేతనం, పని గంటల కోసం, హక్కుల కోసం, ఉద్యోగులు కార్మికులు, చేసే పోరాటాలకు, సంఘీభావం తెలుపుతామని, శ్రమజీవులు అందరికీ,మే డే శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు, ఏపీ ఎండిసీ, పోరా కమిటీ జేఏసీ కన్వీనర్, ఆర్. వెంకటేష్, మాట్లాడుతూ, ఉద్యోగులు,కార్మికుల సమస్యలపై, సిఐటియు రాజీలేని పోరాటం చేస్తుందని, సంఘాన్ని బలోపేతం చేసేందుకు, అందరూ కృషి చేయాలని, కార్మిక చట్టాల రక్షణ కోసం, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం, రిజర్వేషన్లు కాపాడుకోవడం, కనీస వేతనాల కోసం , ఐక్యంగా పోరాడాలన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, మే డే నిర్వహికులు, పి.జాన్ ప్రసాద్ ,అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్, ప్రాజెక్టు కోశాధికారి. శ్రీ పద్మావతి, మండల నాయకులు, వెన్నెల, శిరీష, లీలావతి, జై కుమారి, సుజాత, హేమలత, ఉష, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా నాయకులు కనపర్తి కిరణ్, రమేషు, విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎం సుబ్బరాయుడు, అంకయ్య, జోగినేని మనీ, రాజు, గ్రామ సేవకుల వీఆర్ఏ సంఘం మండల కార్యదర్శి లక్ష్మీకర్, సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఆనిమేటర్ సంఘం, సిఐటియు మండల కార్యదర్శి, నగిరిపాటి. ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు, తుపాకుల. హరిప్రసాద్, ముని చంద్ర రాజు, ఆటో యూనియన్ నాయకులు, చలపతి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జగన్మోహన్ రెడ్డి ఏలూరు ప్రచారం





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 1 మే నెల లో జరగనున్న ఎన్నికల సందర్భంగా వైస్సార్సీపీ పార్టీ ప్రచారంలో భాగంగా ఈ రోజు స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద ఏలూరు శాసన సభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (ఆళ్ళనాని) అధ్యక్షత న నిర్వహించిన ప్రచారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో కల్లబొల్లి కబుర్లు చెప్పిన చంద్రబాబు నాయుడు ఈ సారి ఉమ్మడిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చెయ్యటానికి వస్తున్న విషయాన్ని గమనించాలని అలాగే అప్పటి ప్రభుత్వం మ్యానిఫెస్టో ను కూడా అమలు చెయ్యలేదని, ఏ ఒక్క పథకం కూడా నెరవేర్చలేదని ఆయన మాట్లాడారు.కాబట్టి మీరు వేసే ఓటు బాగా ఆలోచించి వెయ్యాలని,ఈ కుటుంబంలో మంచి జరిగితే అందరూ చర్చించుకోని ఫ్యాన్ పై ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి కారుమురి సునీల్ ను,అలాగే ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్(ఆళ్ళనాని)ని గెలిలించాలని కోరారు.కార్యక్రమంలో దెందులురు శాసన సభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి,ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్,కో- అప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్.పెదబాబు, నగర అధ్యక్షులు బొద్దని శ్రీనివాస్,మరియు కార్పొరేటర్లు,నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున్న పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం2,మే ,2024

## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరు రాములు



ఎల్కతుర్తి మే 1 జనసముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కార్మికుల జెండాను ఆవిష్కరించి మాట్లాడారు 138 ఉత్సవాల సందర్భంగా నిమ్మల మనోహర్ అధ్యక్షతన జరిగింది ఇప్పటివరకు కార్మికులు కర్షకులు శ్రమజీవులు భవన నిర్మాణ కార్మికులు అదేవిధంగా ఆర్టీసీ ఆటో మరియు అసంఘటిత కార్మికులు ఉద్దేశించి మాట్లాడినాడు అమెరికా దేశంలోని చికాకు పట్నంలో జలియన్వాలాబాగ్లో దాదాపు నాలుగు వేల పైచిలుకు కార్మికులు ధర్నా చేస్తా ఉంటే వారిని అప్పటి ప్రభుత్వాలు లాటి చార్జి చేసి తుపాకీ తూటాలు కురిపించి దాదాపు నాలుగు వేలుకు పైచిలుకు మంది కార్మికులు చనిపోవడం జరిగింది ఆ చనిపోయినటువంటి రక్తపు మడుగుల్లో గుర్రాలతో తొక్కిచ్చినటువంటి రక్తంలోంచి ఆ జెండాను పులిమి అదే అదే రోజు ప్రపంచ నలుమూలల అన్ని దేశాల నుండి ఎత్తిన జెండా మేడేగా పరిమించబడ్డాది అదే రోజు కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా 24 గంటల పని దినానంగాను ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు నిద్ర కోసం ఎనిమిది గంటలు శ్రమ కోసం విభజించబడ్డాయి దానికనుగుణంగానే అదే రోజు ప్రపంచంలోని కార్మిక లోకం 12 గంటల పని దినాల నుండి విముక్తి పొంది 8 గంటల పని దినాలుగా పరిగణించబడ్డాయి ఈరోజు ను ప్రపంచ దేశాలలో మతాలకు దూరంగా కులాలకు దూరంగా వర్గాలకు దూరంగా మేడే దినాన్ని ప్రపంచంలోనే అన్ని పనుల కన్నా సంతోషంగా జరుపుకోవడం జరుగుతుంది మేడే గుర్తుగాను ఆడవాళ్లు చేత పూనే కొడవలిగా మగవాళ్లు చేత్తోపట్టే సుత్తిని గాని ఈ రెండిటిని కలిపి సుత్తి కొడవలి గుర్తుగా పరిమించబడ్డాయి ఇది 1886 నుంచి ఉద్యమం చేస్తూ చివరకు 1889 మే ఒకటవ తేదీన మేడేగా జరుపుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాసు కామర వెంకటరమణ మండల కార్యవర్గ సభ్యులు తండమండయ్య మర్రి విజయ్ యల్లా భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి గడ్డం సంజీవ్ మర్రెపల్లి తిరుమల ఇడ్లీ రాజు వేముల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## మెదక్ మాజీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన రామతీర్థం మాజీ సర్పంచ్ బాబా గౌడ్





జన సముద్రంన్యూస్, మే1, (పాపన్నపేట )
పాపన్నపేట మండల పరిధిలోని గ్రామంలో బుధవారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి మాజీ రామతీర్థం సర్పంచ్ బాబా గౌడ్ ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మఅక్క ఇంటింటా ప్రచారంలో భాగంగా పద్మక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు
అంతేకాకుండా మెదక్ నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మళ్లీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రామతీర్థం మాజీ సర్పంచ్ బాబాగౌడ్, సాయి రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## సబ్ డివిజన్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు



జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్:
ఆమనగల్లు సబ్ డివిజన్ లో జెండా ఆవిష్కరణ చేసిన రాజేంద్రనగర్ సర్కిల్ సెక్రటరీ లక్ష్మీ నారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అదేవిధంగా ఆమనగల్ సెక్షన్ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేసి లక్ష్మీనారాయణగౌడ్ ఎస్ ఐ కాలంలో వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సేవ చేసే కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ సయ్యద్ సుజాత హుస్సేన్ గారు, కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ రమేష్, డివిజన్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, డివిజన్ అడిషనల్ సెక్రటరీ లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను ,ఆమనగల్ ఏఈ సీతారాములు, కడ్తాల్ నరేందర్, ఆమనగల్ సెక్షన్ భాను ప్రకాష్ ,మోజం ,జంగయ్య, రామనాథం ,ప్రభుదాస్, వశ్య ,విజయ్ ,వెంకటేశ్ ,అశోక్ ,అమృ ,దేవిలాల్, శ్రీనివాస్ శ్రీకాంత్ ,రమేష్ ,సాయి, రవి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు. ఎఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి మండలం మార్కెట్ హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించిన , ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి ,నూనె వెంకటేశ్వర్లు.. ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో జరిగిన సమరంలో కార్మికుల నెత్తుటి మరకలే నాటి, ఏఐటీయూసీ అన్నారు . 1920 ఆనాటి నుండి భారత దేశంలో అనేక హక్కుల కోసం, పోరాటాలు, నిర్వహించి కనీస వేతన చట్టాన్ని, పిఎఫ్ ఈఎస్ఐ చట్టాన్ని , ఏఐటి యూసి ద్వారా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించినాము అన్నారు. ఎన్నెన్నో పోరాటాలు ,ఎన్నో త్యాగాలు, చేసి 44 లేబర్ కోడ్లను సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం కుదించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వత్తాసు పలికి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు, వట్టికోటి శ్రీకాంత్, అమాలి సంఘం నాయకులు ఎస్ వెంకటయ్య ,ఊరే కృష్ణయ్య యాదయ్య సిహెచ్ కృష్ణయ్య ,ఏ యాదయ్య ,ఎల్ వెంకటయ్య ,ఏ రాములు ,ఎస్ సాంబయ్య , ఏ పుల్లయ్య ,లవకుమార్ ,రామస్వామి, కాశయ్య ,పరంజ్యోతి, లింగం లాలయ్య హరికృష్ణ తదిరులు పాల్గొన్నారు.

## మండల మైనారిటీ మోర్చా అధ్యక్షునిగా సయ్యద్ ఫరీద్ ఖాద్రీ



జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి (మే 01): మహేశ్వరం మండల మైనార్టీ మోర్చా అధ్యక్షునిగా మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఫరీద్ ఖాద్రీ ని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్,రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ యాదవ్ నియామక పత్రం అందజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు మాధవాచారి, మహేశ్వరం ఎం పి టి సి పోతర్ల సుదర్శన్ యాదవ్,నాయకులు గొల్లూరి శ్రీశైలం,ఆకుల నరేష్,పోతరాజు చింటూ తదితరులు పాల్గొన్నారు .

## వినోద్ కుమార్ ను లక్ష మెజార్టీతో గెలిపించాలి



ఎల్కతుర్తి: మే 1 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామములో కరీంనగర్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామములో ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది అని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ రే మళ్లీ రావాలని కోరుకుంటున్న తెలంగాణ ప్రజానీకమని కెసిఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టినటువంటి పథకాలను హామీ ఇచ్చినట్టుగానే పూర్తిస్థాయిలో అమలు చేశారని రైతులకు రైతుబంధు అనివార్య కారణాల వల్ల రైతుకు జరగరని జరిగితే వారికోసం రైతు బీమా ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి కింద లక్ష 116 రూపాయలు వృద్ధులు వితంతు వికలాంగులకు ఇచ్చిన హామీల మేరకు వారికి పెన్షన్ అమలు చేసిన విధానాన్ని రాష్ట్ర ఆదాయం పెంపొందించడం కోసం చేసినటువంటి కృషి మరియు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తాగునీరు సాగునీరు అందించాలని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల కళ్ళల్లో ఉన్నటువంటి ఆనందం ఏ విధంగా ఉందో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఏ విధంగా ఉందో అని ప్రజలకు వివరించుకుంటూ అభివృద్ధి సంక్షేమ జరగాలంటే అది కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన గ్యారెంటీలను చూపి రైతులను మహిళలను విద్యార్థులను ఉద్యోగస్తులను మోసం చేసి అధికారం కైవసం చేసుకున్నప్పటికీ వారు ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో పూర్తి చేస్తున్నటువంటి పనులు పూర్తి చేయకుండా మైకు దొరికిందంటే కేసీఆర్ కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీ తో గెలిపించాలని కరీంనగర్ ను అభివృద్ధి పథంలో నడిపించినటువంటి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను లక్ష మెజార్టీతో గెలవబోతున్నాడని తెలిపారు ఈ కార్యక్రమములో ఇందిరానగర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ తో పాటుగా, గ్రామ యూత్ అద్దక్షులు, కడారి మురళి, యూత్ ఉపాధ్యక్షులు, సందేలా నరేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కడారి రాజారాం,సాత్తూరి ఐలయ్య,మాజీ వార్డ్ సభ్యులు, కడారి సందీప్,కడారి సురేందర్,కడారి రవి, మిట్టపల్లి కొమురయ్య,గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది,

## పార్లమెంట్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి వీడియా కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మే.1
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల మే13 న పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న సందర్భంగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని అన్నారు.
బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి రాష్ట్రం లోని జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మే13 ననిర్వహించేపార్లమెంట్ఎన్నికలనునిర్వహించేందుకు తమ పార్లమెంట్ పరిధిలోని ఏర్పాట్లపై ప్రతీ ఒక్క జిల్లా ఎన్నికల అధికారులు వివరాలు తెలియజేశారు.
ఇందులో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరిస్తూమహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ లో నామినేషన్ దాఖలు చేసిన వారిలోఅభ్యర్థులఫైనలైజేషన్,గుర్తులకేటాయింపు, ఈవియం బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, పోలింగ్ కేంద్రాలలో సిసి కెమెరాల వెబ్ క్యాస్టింగ్,ఎలక్టరోల్ సమాచారం, ఈవియం ర్యా%శీ%డమైజేషన్, కమిషనింగ్, వులనరబుల్ మ్యాపింగ్, సీ విజిల్ కంప్లైంట్స్, సువిధ దరఖాస్తుల అనుమతులు, ఎన్నికలకు నియమించిన సిబ్బంది వివరాలు,ఎన్నికల సిబ్బందికి శిక్షణా తరగతులు, ఎక్స్పెండించర్ వివరాలు, మీడియా సర్టిఫికేషన్, రూట్ వివరాలు, 12.డి ఓటర్ల తుది జాబితా వంటి వివిధ అంశాలపై వివరించారు.
ఈ వీడియో సమావేశంలో ఎం.సిసి నోడల్ అధికారి నర్మద, ఎక్స్పెండించర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి జీనుగు మరియన్న, మ్యాన్ పవర్ నోడల్ అధికారి సుబ్బారావు, సంక్షేమ నోడల్ అధికారి నాగవాణి, డి.డబ్ల్యుఓ వరలక్ష్మి, అడిషనల్ డి.ఆర్.డి.ఏ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మికులను పనుల్లో చేర్చుకోవడం నేరం సినియర్ సివిల్ జడ్జి, సురేష్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మే 1
పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో చేర్చుకోవడం చట్టరీత్యా నేరమని అందుకు కఠిమైన చట్టాలు అమలులో ఉన్నాయని, బడి ఈడు పిల్లలందరూ చదువుకోవాలని, వారు పనిలో కాకుండా పాఠశాలలో ఉండాలని, అలాయితేనే కార్మిక చట్ట ప్రయోజనాలను కాపాడిన వారమౌతామని, అదేవిదంగా భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర ప్రమాదకర పనుల్లో పనిచేసే కార్మికులకు యాజమాన్యం అన్నిరకాల రక్షణ చర్యలు తీసుకోవాలని అదేవిదంగా అనేక చట్టాల గురించి వారికి వివరించి ముందు జరుగబోయే నేరాలను తగ్గించాలని ఈరోజు జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవనంలో "మే డే" ను పురస్కరించుకుని జరిగిన న్యాయ చైతన్య సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అరుణ, కోర్ట్ లైజన్ ఆఫీసర్ సంపత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు శంకర్ మెస్త్రీ మరియు కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆదేశాల అనుసారంగా గడప గడపకు ప్రచారం



జనసముద్రం న్యూస్ మర్రిగూడ
ఈరోజు మర్రిగూడ మండలం మునుగోడు కాంగ్రెస్ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్రి గూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ గారి ఆదేశాల అనుసారంగా మర్రిగూడ గ్రామంలో కడప కడప కు ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ యొక్క ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని హస్తం గుర్తు పైన మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఓటర్లకు చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట బాలయ్య మాజీ సర్పంచి మాస నీలిమ చంద్రశేఖర్ పల్లె మల్లేష్ తమ వెంట పొనుగుంటి శేఖర్ పంతంగి సుధాకర్ వెంకటంపేట చంద్రయ్య పగడాల పెద్ద అంజయ్య ఎడ్ల ముత్తయ్య సిలువేరు చంద్రయ్య సిలువూరు వెంకటయ్య పానగంటి అంజయ్య ఎండి బాబా ఒంపు యాదయ్య ఆలేటి జంగయ్య పగడాల యాదయ్య ముక్కు రోజు లక్ష్మయ్య వంపు శరన్ గ్యార యాదయ్య పిడిఎం వెంకటేష్ పల్లె మల్లేష్ గొట్టిముక్కుల దేవేందర్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



జనసముద్రం న్యూస్ గాంధారి మే 1
గాంధారి మండల కేంద్రంలో మే డే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు పాల్గొని కార్మికుల జెండా ఎగరవేసి జోహార్లు అర్పించారు సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరాం నాయక్ గాంధారి మండల నాయకులు కమ్మరి సాయిలు హమాలి సంఘం నాయకులు సరాబ్ కిషన్ రావు గిరిజన సంఘం జిల్లా నాయకులు ప్రకాష్ నాయక్ కార్మిక సంఘం మధు సఫాయి సంఘం నాయకులు దాకయ్య బి సాయిలు లలిత సంజీవులు భూపతి నరసింహులు భూమయ్య సాయవ్వ ఆశవా గంగామణి పవిత్ర సాయవ్వ తదితరులు పాల్గొని మేడి కార్యక్రమాన్ని జయప్రదం చేశారు నాయకులు మాట్లాడుతూ 1886 అమెరికాలోని చికాగో నగరాన కార్మికుల పని గంటలు తగ్గించడం కోసం జరిగిన పోరాటంలో జరిగిన పోరాటంలో చనిపోయారని ఎందరో మహానుభావులు చనిపోయారని రక్తంతో తడిచిన గుడ్డే ఈరోజు ఎర్రజెండాగా నిలబడిందని అన్నారు ప్రపంచ కార్మికులారా ఏకంకండి ఆ నినాదం ప్రపంచమంతా పాకింది అన్నారు ఎర్ర జెండాకు మరణము లేదని కాలం కార్మికులు కర్షకులు ఉన్నంతవరకు ఎర్రజెండా అజేయంగా నిలబడింది అన్నారు వీరమరణం పొందిన వారికి జోహార్లు అర్పించారు

## రాజ్యాంగానికి ప్రమాదకరంగా మారిన బిజెపి.. ప్రొఫెసర్ కోదండరాం



జనసముద్రం న్యూస్, మే 1 (మెదక్) మెదక్ జిల్లా కేంద్రంలో ఉద్యోగం, మేధావి వర్గాల మైనార్టీ బీసీల ముఖ్య నాయకుల సమావేశానికిప్రొఫెసర్కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో బిజెపి కి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని బిజెపికి బుద్ధి చెప్పాలని అన్నారు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడతారని అన్నారు

# కార్మిక లోకానికి కాంగ్రెస్ అండ

**-ఎంపీ అభ్యర్థి నీలం మధు..**
**-బీహెచ్ఈఎల్INTUCనేతలను కలిసిన ఎంపీ అభ్యర్థి..**
**-సమస్యలను దృష్టికి తీసుకొచ్చిన నేతలు**
**-కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుంటామన్న నేతలు, కార్మికులు.**







జనసముద్రం న్యూస్ :మే 1 పటాన్చెరు కార్మికలోకానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మే డేను పురస్కరించుకుని బుధవారంబీహెచ్ఈఎల్ INTUC కార్యాలయానికి విచ్చేసిన నీలం మధుకు యూనియన్ నేతలు, నాయకులు ఘన స్వాగతం పలికి, ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ INTUC అధ్యక్షులు రెహమాన్ ఎంప్లాయిస్, వర్కర్ల సమస్యలు, కార్మికుల కోసం చేపట్టాల్సిన వాటిని గురించి నీలం మధు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో యూనియన్ నేతలు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ అభ్యర్థి నీలం మధు తెలిపారు. అలాగే నేతలు ఇచ్చిన సలహాలు, సూచనలను తూచా తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. వాస్తవానికి కర్మాగారాలను ఏర్పాటు చేసేది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతంలో బీహెచ్ఈఎల్, బిడీఏల్, ఇక్రిసాట్ తదితర కంపెనీలను నెలకొల్పి ఉపాధి చూపడం జరిగిందని గుర్తు చేశారు. తాను ఎంపీగా గెలిచాక కాంట్రాక్టు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావాలి..INTUC అధ్యక్షులు రెహమాన్..

గత పదేళ్లుగా బిజెపి సర్కారు కార్మిక వ్యతిరేక విధాలను అవలంబిస్తూ వస్తుందని INTUCఅధ్యక్షులు రెహమాన్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలను కూడా ప్రైవేటు పరం చేసే దిశగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తద్వారా ఉద్యోగులతో పాటు కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి సర్కారు విధానాలను తిప్పి కొట్టాలంటే ఏకైకంగా కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మెదక్ పార్లమెంటు పరిధిలో వివిధ ఫ్యాక్టరీలు, కంపెనీలలో ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు సుమారు రెండు లక్షల వరకు ఉన్నారని తెలిపారు. వీరందరి భవిష్యత్తు బాగుండాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును కచ్చితంగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రధాన కార్యదర్శి స్వామి మాట్లాడుతూ..

గత బీఆర్ఎస్ సర్కారు కూడా ఈ రాష్ట్రంలో కార్మికులను పట్టించుకోలేదన్నారు. వారి తరపున గొంతేత్తినకార్మికసంఘాలను అణగదొక్కే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఈ పార్లమెంటు ఎన్నికల ద్వారా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు గట్టిగా బుద్ధి చెప్పాలనిపేర్కొన్నారు. ఈసమావేశంలోబీహెచ్ఈఎల్నాయకులు,దామోదర్ రెడ్డి, స్వామి, వలియుద్దీన్, కొండారెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా మే. 1, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీబీనగర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,మాజీజెడ్పిటిసిభాషబోయినపెంటయ్య, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బండమీది జంగయ్య,మండల బిఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండె పాండు,శంకరి శ్రీను రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మంద నాగేంద్రబాబు,కొప్పుల రవీందర్రెడ్డి,కొప్పుల లక్ష్మారెడ్డి,వాకిటి రాంభూపాల్ రెడ్డి,మంద భాస్కర్,మోత్కపల్లి దుర్గాప్రసాద్, యువజన విభాగం అధ్యక్షులు కడెం విక్రమ్,గాండ్ల కృష్ణ,మాజీ యువజన విభాగం అధ్యక్షులు ఎరుకలి వేణు గౌడ్,కడెం గణేష్ ,బూడిది శివ,భరత్ చారి,నిఖిల్,శ్రీకాంత్,ప్రకాష్, దాదాపు 50మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు.చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పాత కొత్త తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల అంజనేయులు గౌడ్,మండలపార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యాం గౌడ్, గడ్డం బాల్ రెడ్డి,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,కొండమడుగు దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,నాయకులు బండమీది శ్రీరామ్ గౌడ్,దండెం ప్రభాకర్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తోట మహేష్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా మే. 1, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:-పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పంజాల వెంకటేష్ గౌడ్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బస్వయ,మహేష్,భాస్కర్ రెడ్డి,బాలరాజ్,నిఖిల్ రెడ్డి ,మహిపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై తీన్మార్ మల్లన్న టీం సభ్యుల రేపటి నుంచి ప్రచారం మునుగోడు ఇంచార్జ్ పల్లె ప్రవీణ్ కుమార్



జనసముద్రం స్టాప్ రిపోర్టర్ :

మునుగోడు : భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆదేశాలపై మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ పల్లె ప్రవీణ్ కుమార్ మునుగోడు తీన్మార్ మల్లన్న టీం సభ్యులు రేపటి నుంచి మునుగోడు మండలాలు మరియు గ్రామాల ఇంటింటికి ప్రచారం జరుగుతుంది

# అడుగడుగునా గుంతలే??




జనసముద్రం న్యూస్, మే 1 (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్లు గుంతల మయంగా మారాయి రోడ్డుపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో వాహనదారులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నాయే తప్ప పాలకుల్లో మాత్రం స్పందన కరువైంది. నార్సిగ్ నుండి పెద్ద శంకరంపేటమీదగా వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. నార్సింగి, గ్రామ శివారులో లోని గ్రామాలప్రజలుఈరహదారిపైనిత్యంఅనేకమందిప్రయాణికులురాకపోక లుకొనసాగిస్తుంటారు. అయితే రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ విద్యాసంస్థల ప్రభంజనం




యాదాద్రి భువనగిరి జిల్లా మే. 1, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భువనగిరి పట్టణంలో విజ్ఞాన్ విద్యాసంస్థలు విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2023 24 విద్య సంవత్సరపు పదవ తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 100% ఫలితాలు సాధించింది, ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి తెలిపారు. సాత్విక 9.8 హిమ వర్షిని 9.8 ఎం ప్రసన్న 9.7 ఏదునూరి వైష్ణవి 9.5 మల్లాపురం సిరి 9.5 సురుగురు హరిప్రసాద్ 9.5 కళ్లెం సుశాంత్ 9.3 పేరబోయిన భరత్ 9.3 వంగల తరుణ్ తేజ 9.3 చిలువేరు నవ్య 9.3 ఏదునూరి వైష్ణవి 9.3 వాకిటి అఖిల్ 9.3 కోరిపల్లి హన్సిక 9.2 నిర్నిమల తరుణ్ 9.2 మార్గోని అస్మిత 9.0 అబ్దుల్ ఖాదిర్ 9.0 అందే దుర్గ శ్రీ 9.0 సాధించడం జరిగిందన్నారు.ఈ మేరకు పది ఫలితాలు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక అభినందన సభలో పాఠశాల చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు మెమొంటో అందజేసి అభినందించారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్




జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి(మే 01) తమ హక్కుల కోసం రక్తం చిందించి హక్కులు సాధించగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి కార్మికులను అంధాకారంలో నెట్టాలని కుట్ర చేస్తున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్ అన్నారు. బుధవారం మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మంఖాల్ పారిశ్రామిక వాడలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు.

అనంతరం రవి కుమార్ మట్లాడుతు కనీస వేతనం యజమాన్యాలఇష్టానుసారంగాఉండాలని చట్టబద్ధహక్కులైన ఈఎస్ఐ ఈపీఎఫ్ గ్రాడ్యుటి ఇలాంటి సమస్యలే కాక చట్టాలన్నీ యజమానియాలకు అనుకూలంగా మార్చి వారి లాభాలు పెంచేందుకు ప్రభుత్వాలు లొంగిపోయి చట్టాల మార్చారన్నారు కనీస వేతనాలు ఎవరు చేయకుండా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వర్కర్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తూనే ఉన్నారన్నారు ప్రభుత్వ రంగాలలో గౌరవ వేతనం ఇస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కార్మిక సమస్యలే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ లాంటి చార్జీలు పెంచి ఆర్థికపరమైన సమస్యలు ఎక్కువ అయ్యేలా ప్రజలకు హాని చేస్తున్నారాని మేడే రోజున కార్మిక హక్కులు సాధన కోసం జరిగిన పోరాట స్ఫూర్తితో భవిష్యత్ కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు పరమేష్ ఉపాధ్యక్షులు వెంకటేష్ కుమార్ యాదయ్య భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జోరల శ్రీశైలం కటికల శంకర్ కన్నయ్య కానాపురం చెన్నయ్య పెయ్యల రవి సాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు.

## ఎఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు




చింతపల్లి మే 1 (జన సముద్రం న్యూస్ చింతపల్లి మండలం )చింతపల్లి మండలం మార్కెట్ హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించిన , ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి ,నూనె వెంకటేశ్వర్లు.. ఆయన మాట్లాడుతూ చికాగో నగరంలో జరిగిన సమరంలో కార్మికుల నెత్తుటి మరకలే నాటి, ఏఐటీయూసీ అన్నారు . 1920 ఆనాటి నుండి భారత దేశంలో అనేక హక్కుల కోసం, పోరాటాలు, నిర్వహించి కనీస వేతన చట్టాన్ని, పిఎఫ్ ఈఎస్ఐ చట్టాన్ని , ఏఐటి యూసి ద్వారా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించినాము అన్నారు. ఎన్నెన్నో పోరాటాలు ,ఎన్నో త్యాగాలు, చేసి 44 లేబర్ కోడ్లను సాధించుకుంటే కేంద్ర ప్రభుత్వం కుదించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వత్తాసు పలికి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు, వట్టికోటి శ్రీకాంత్, అమాలి సంఘం నాయకులు ఎస్ వెంకటయ్య ,ఊరే కృష్ణయ్య యాదయ్య సిహెచ్ కృష్ణయ్య ,ఏ యాదయ్య ,ఎల్ వెంకటయ్య ,ఏ రాములు ,ఎస్ సాంబయ్య , ఏ పుల్లయ్య ,లవకుమార్ ,రామస్వామి, కాశయ్య ,పరంజ్యోతి, లింగం లాలయ్య హరికృష్ణ తదిరులు పాల్గొన్నారు.

# యాచారం పెంటయ్య మృతి బాధాకరం

## సిపిఐ కార్యదర్శి పోలే వెంకటయ్య



చింతపల్లి మే 01 (జన సముద్రం న్యూస్ చింతపల్లి మండలం) చింతపల్లి మండలం సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యాచారం పెంటయ్య మృతి బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య అన్నారు.బుధవారం యాచారం పెంటయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరంకుటుంబసభ్యులనుపరామర్శించారు .ఆయన వెంట సంభారీ శంకర్,కుర్మేటి కృష్ణయ్య, ఐతపాక సైదులు, మిడిదొడ్డి రామకృష్ణ,ఐతపాక అబ్బయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల సమీక్ష సమావేశం



దామరచర్ల మండలం.మే 1.(జనసముద్రం న్యూస్): హైదరాబాద్ గాంధీ భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్లమెంట్ మరియు నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తీన్మార్ మల్లన్న మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి నల్గొండ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ పాల్గొన్నారు,వారు మాట్లాడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల బతుకులు వెలుగు నింపిందని తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీని మాయమాటలు చెప్పి మధ్యలో అధికారంలోకి వచ్చిన పార్టీ ఎన్నికలలో గల్లంతవుతుంది అలాగే సాగు నీటిని తాగు నీటిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని రెండుసార్లు ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశం ఇస్తే బిఆర్ఎస్ పార్టీ చేసింది శూన్యం అని అన్నారు,ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఇది ప్రజాపాలనని కావున ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్,మిర్యాలగూడ టౌన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ షేక్ సికిందర్,వేములపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దమామ చంటి,మాడుగులపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతకాయల సురేష్ యాదవ్,దామరచర్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ కోహెడ మే1: సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామములో కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం, హమాలీ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన మే డే ఉత్సవాల సందర్భంగా జెండావిష్కరణ చేశారు. కార్మిక సంఘాల నాయకులు అధ్యక్షుడు గంప ఐలయ్య మాజీ సర్పంచ్ సత్తయ్య టిఆర్ఎస్ సీనియర్ కొక్కుల సురేష్ మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొక్కుల రమేష్, తడిసిన రవీందర్ రెడ్డి, చింతల బాలనర్సు, సానాది సింగరయ్య, శంకర్ ,పిడిశెట్టి రాజయ్య, పాలెం శ్రీనివాస్, తాటిపాముల లింగం, ఎండి. షాప్ ఉద్దీన్ , తాటిపాముల శ్రీనివాస్ మంకాల బాలయ్య మంకాల రమేష్ కమ్మరి కిషన్ సామంతుల మేనయ్య సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఐ కార్మిక సంఘాల ఎర్ర జండా రెపరెపలు

## ఎ ఐ టి యు సి కార్మిక సంఘాల జండా ఆవిష్కరణలు






జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మే :1

మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి .138వ మే డే పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి జెండా ఎగురవేసి మాట్లాడుతూ 1886 అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రజెండా ఎనిమిది గంటల పని దినాలపై సాగిన సమరమే మేడే అని అన్నారు .పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్నటువంటి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని కార్మికుల హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులు సంఘటిత ఉద్యమాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని పెరుగుతున్న ధరలను అరికట్టాలని ఆయన అన్నారు. అంతకుముందు దేవరకొండ పట్టణంలో సివిల్ సప్లై హమాలి కార్మికుల జెండా, ఫర్టిలైజర్ హమాలి కార్మికుల జెండా ,ఆర్టీసీ కార్మికుల జెండా, భవన నిర్మాణ కార్మికుల జెండా, హాస్పిటల్ కార్మికుల జెండా ,పడమటిపల్లి లో, బొడ్డుపల్లి గ్రామంలో భవన కార్మికుల జెండా ,తెలుగు పల్లి భవన కార్మికుల జెండా ,తదితర గ్రామాలలో మేడే జెండాలు ఎగురవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉప్పునూతల వెంకటయ్య ,దీప సుదర్శన్ రెడ్డి ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట రాములు, రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి, అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి కిన్నెర యాదయ్య ,పగిల బుచ్చయ్య ,తోటపల్లి నాగేష్, మైనుద్దీన్ ,నీల వెంకటయ్య, కందుకూరి శీను ,జ్యోతి బసు, తదితరులు పాల్గొన్నారు

# మెదక్ విద్యుత్ కార్యాలయంలో మేడే సందర్భంగా కార్మికుల వేడుకలు

జనసముద్రం న్యూస్, మే 1 (మెదక్)

కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మెదక్ డివిజన్ ఆఫీస్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నర్సింగ్ మాట్లాడుతూ చికాగో లో 1886 పారిశ్రామికవేత్తలకువ్యతిరేకంగా కార్మికులు తిరుగుబాటు చేయడం జరిగింది 16 గంటల పని భారాన్ని ఎనిమిది గంటలకు కుదించాలని పెద్ద ఎత్తున కార్మికులు తిరుగుబాటు చేయడం జరిగిందన్నారు



# వెంకట్రామి రెడ్డికి మద్దతుగా పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారం



జన సముద్రం న్యూస్, మే 1, (పాపన్నపేట) మండల పరిధిలోని పలు గ్రామాల్లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మెదక్ లోక్సభ టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా పాపన్నపేట మండలంలో పద్మాదేవేందర్రెడ్డి ప్రచారం నిర్వహించారుమండలంలోని కొంపల్లి, చీకోడు, పాత లింగయ్య పల్లి,కందిపల్లి, నర్సింగరావుపల్లితండా,రామతీర్థం,ముద్దాపూర్,గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో రామతీర్థం మాజీసర్పంచ్ బాబా గౌడ్, సాయి రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# ఘనంగా మే డే

- సీఐ టి యు జండా ఆవిష్కరణ
- మల్లేపల్లి లో బైక్ ర్యాలి

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి మే1

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

మల్లెపల్లి మండల కేంద్రం లోని వివిధ రంగాలకు సంబంధించిన యూనిట్స్ దిమ్మల వద్ద సిఐటియు జెండాలను తోరణాలతో అలంకరించి, మల్లెపల్లి పట్టణ వీధులలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి జెండాలను ఎగరేశారు.కార్మికుల ఐక్యతను చాటుతూ, మే డే విష్ఠతను నినాదాలు చేశారు.ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ అమెరికా లోని చికాగో నగరం లో 1835 లో జరిగిన పెట్టుబడి దారుల కు కార్మికుల కు మధ్య జరిగిన పోరాటం లో అనేకమంది కార్మికులు మరణించారని వారన్నారు.వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా,18గంటల పనివిదానాన్ని వ్యతిరేకిస్తూ 8గంటల పని విధానం కావాలని నాడు జరిగిన పోరాటం లో అమరుల నెత్తురులో తడిసిన గుడ్డను కార్మికులు ఎత్తి నినదించారాని వారన్నారు.నాటి నుండి నేటివరకు కార్మికుల కొరకు కష్టజీవులకొరకు వారి సమస్యలు పరిష్కారం కొరకు పోరాడుతున్నదని వారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తెచ్చిందని వారన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ను కార్పొరేట్ల పరం చేస్తూ.. కార్మికుల తో వెట్టిచాకిరీ చేయించడానికి పాల్పడుతుందని,8గంటల పనివిధానాన్ని రద్దుచేసి 12గంటల పనివిధానాన్ని అమలు కు కుట్రలు చేస్తుందన్నారు.అన్నిరంగాలకార్మికులకు,రైతులకు,పేదల కుదళితులకు,ప్రమాదకారిగా మారిన మతతత్వ బిజెపి పార్టీని ప్రజలు కార్మికులు వ్యతిరేకించాలని,కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిఐటియు పక్షాన నిలబడి సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య,నల్ల శ్రీను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ హమాలీ సంఘం నాయకులు మిల్లు డ్రైవర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# బీబీనగర్ మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా 'మే' డే వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా

మే. 1, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రపంచ కార్మికుల దినోత్సవన్ని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో మే డే సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ బీబీనగర్ పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ హాజరయ్యారు. అనంతరము సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్,బీబీనగర్ క్లస్టర్ బాధ్యులు కందాడి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేలింగ్ స్టోన్ ఎక్స్ వర్కర్స్ యూనియన్,గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్,ఆటో డ్రైవర్ల యూనియన్,పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సిఐటియు జెండాలను ఆవిష్కరణ చేశారు.

అనంతరంశోభన్ మాట్లాడుతూ..

మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని అన్నారు.సంపద సృష్టికర్తల ఎనిమిది గంటల పని హక్కు కోసం పోరాటం జరిగిందని అన్నారు. సమ్మె హక్కులు మరెన్నో సాధనకు పోరుబాట నేర్పిన చరిత్ర అని అన్నారు.నేడు మోడి ప్రభుత్వం హక్కులు హరిస్తు కార్మిక చట్టాల రద్దు చేసి పన్నెండు గంటల



పని విధానాన్ని తెచ్చిందని అన్నారు. శాశ్వత ఉద్యోగాల నిలిపివేసి, ఉద్యోగ భద్రత లేని వ్యవస్థ అయినా కాంట్రాక్టు పద్ధతి సర్వవ్యాపితం చేసి ప్రభుత్వ సంస్థల విధ్వంసం చేసి దోపిడిదార్లకు దాసోహం అవుతుందని అన్నారు. స్కీం వర్కర్లతో వెట్టి చాకిరీ చేయించి శ్రామిక మహిళల వివక్షత చూపిసమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అమలుకు నిరాకరిసుందని అన్నారు.అసంఘటిత రంగ కార్మికుల వెతలు, కనీస వేతనాలు లేవని చెప్పారు. శ్రమ లేనిదే మనిషి పుట్టుకే లేదనీ అన్నారు.శ్రమను గౌరవించని వారు చరిత్రహీనులవుతారని అన్నారు. కార్మికుల హక్కులు హరించినోడికి ఇబ్బందులు పెడుతున్నోడికి పోరాటాలు అణచేస్తున్నోడికి

దోపిడీగాళ్ళ పక్షం చేరినోడికి కులం మతం పేరున ఐక్యతను చీల్చేస్తున్నోడికి ఆడి పంచన చేరినోళ్లకి ఓటుతో జవాబు చెప్పాలనీ,ఇంటికి పంపాలనీ చైతన్యం చూపాలనీ సత్తా చాటాలఎర్ర జెండా నీడన చేరాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, మంద కిరణ్ కుమార్,రేసు రామచంద్ర రెడ్డి, ఎరుకల భిక్షపతి,స్టేలింగ్ స్టోన్ ఎక్స్ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శిపిమూణేశ్వర్ రెడ్డి,గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ,జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్,మంద యాదగిరి,ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు నోముల బస్వారెడ్డి,శంకరయ్య, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు కట్టా శేఖర్,భవనం నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు గడ్డమిది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షకులకు అండగా ఎర్రజెండా..

- చికాగో నగరాన రక్తం చింది.. ప్రపంచమంతా వ్యాప్తి చెంది..
- పోరాటాలతో ఎనిమిది గంటల పని విధానం..

జనసముద్రం న్యూస్

మొనగాల మండల ప్రతినిధి మే 1

పదహారు గంటలు పని చేయలేం.. మాకు ఎనిమిది గంటల పని విధానం కావాలి. పెట్టుబడిదారుల లాభాలే కాదు. మా ఆరోగ్యం కూడా పట్టించుకోండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప కారల్ మార్క్స్ నినాదముతో అమెరికా దేశంలో చికాగో నగరంలో హే మార్కెట్ యార్డ్ లో ప్రారంభమైనపోరాటందానిఫలాలునేడువిశ్వవ్యాప్తమయ్యాయి.మునగాల మండల పరిధిలోని గ్రామాలలో ప్రపంచ కార్మికుల ఐక్యత దినోత్సవం మేడే సంబరాలలో వివిధ పార్టీలకు చెందిన కామ్రేడ్లు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ.. 1886లో






అమెరికా దేశంలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు పదహారు గంటల వెట్టిచాకిరి పని రోజులను వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె నిర్వహిస్తుండగా. ఆనాటి అమెరికా ప్రభుత్వం కార్మికుల గుండెల్లో తుపాకి గుండ్లు పేర్చటంతో వేలాదిమంది కార్మికుల గుండెల్లో నుండి చెందిన రక్తమే ఎర్ర జెండా అని ఆనాటి నుండి ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున ప్రపంచ కార్మికుల దినోత్సవంజరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన యూనియన్లు. కార్మికులు పాల్గొన్నారు.

# ముద్రగడ పై మండిపడ్డ మాచర్ల నియోజకవర్గ కాపు నేతలు

జనసముద్రంన్యూస్,మే 1,

పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ముద్రగడ పద్మనాభం అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా మండిపడ్డ మాచర్ల నియోజకవర్గం కాపు నేతలు. కాపు ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాల్లో తన ఉనికి కోసమే పనిచేస్తున్న వ్యక్తి ముద్రగడ పద్మనాభం ఆనాడు ప్రజారాజ్యం పార్టీకి మద్దతు తెలపకుండా ఈరోజు జనసేన పార్టీ కూడా మద్దతు తెలపకుండా పవన్ కళ్యాణ్ ని తీవ్రంగా విమర్శిస్తూ పవన్ కళ్యాణ్ నీ ఓడిస్తా లేకపోతే నా పేరు ముద్రగడ పద్మనాభ రెడ్డి అని మార్చుకుంటా అని తెలియచేయడం చాలా విచారకరం ఇలాంటి వ్యక్తి కాపు జాతిలో పుట్టినందుకు కాపు జాతి మొత్తం కూడా చాలా అసహ్యించుకుంటుంది ఆయన నామకరణం చేసిన




తల్లిదండ్రులను అవమానిస్తూ పేరు మార్చుకుంటా అని తెలియ చేయటం వైసీపీ పార్టీ తన తల్లిదండ్రులు అన్నట్టుగా వైసీపీ పార్టీకి దత్తపుత్రుడిగా పేరు కూడా పద్మనాభరెడ్డిగా మార్చుకుంటా అని చెప్పటం అతను నీచ వ్యక్తిత్వ౦ తెలుస్తుంది నువ్వు కాదు కదా నిన్ను పుట్టించిన మీ నాయన వచ్చినా గాని పవన్ కళ్యాణ్ గారిని ఓడించలేరు నువ్వు పేరు మార్చుకొని రాజకీయ సన్యాసం తీసుకొని బతకటానికి సిద్ధంగా ఉండండి ముద్రగడ పద్మనాభ రెడ్డి గారు కాపులు నిన్ను తరిమే రోజు దగ్గరపడింది ముద్రగడ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఖండిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పులిహరి, నక్షత్రపు ప్రసాదరావు, కూరాకుల కోటేశ్వరరావు, తోటకూర శ్రీనివాసరావు, రామిశెట్టి సైదారావు, జక్కా నరసింహారావు, గబ్బూరి ఏడుకొండలు,సంచుల శ్రీనివాసరావు, నార్ల అంకారావు, గొబ్బూరి శివప్రసాద్, కూరాకుల హరీష్, గొబ్బూరి గోపి ఇతర కాపు నేతలు పాల్గొన్నారు.

# శ్రామికవర్గ చైతన్యానికి ప్రతిరూపం "మేడే"

జనసముద్రం ,

కంచరపాలెం,గాజువాక,విశాఖపట్నం,మే1

నేను ఉరి తీయబడినంత మాత్రాన ఈ పోరాట అగ్నిజ్వాల అంతరించదు" అని లిప్రపంచ కార్మికులారా ఏకంకండి" అంటూ మార్క్స్ ఇచ్చిన నినాదాన్ని ఉరికంబమెక్కిన కార్మిక నాయకుడు అగస్ట్ స్పైస్ పునరు ద్ఘాటించాడు.ఆయన మరణం పీడిత, తాడిత జన శంఖారావమై విశ్వవ్యాప్తంగా మార్మోగింది.

పోరాడితే పోయేదేమీ లేదు..బానిస సంకెళ్లు తప్ప' అన్న కారల్మార్క్స్ పోరు నినాదం శ్రామికుల చైతన్యాన్ని రగుల్కొలిపింది.రోజుకి 16 గంటలు, 18 గంటలుపనిచేయలేమనేఉద్యమానికిఊపిరులూదింది .అఖరికి పాలకవర్గాల మెడలు వంచేలా చేసింది.శ్రమదోపిడీ, బానిసత్వం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది.

ఇది పోరాటంగానే కాదు చికాగో అమరవీరుల సంస్మరణదినంగామే1ప్రపంచచరిత్రకెక్కింది.ప్రపంచ కార్మికుల ఐక్యతకు స్ఫూర్తినిచ్చే ఈ మహోజ్వలిత పోరాట ఘట్టం.లక్షలాది మంది శ్రామికుల్ని ఒక్కటిగా చేసిన గళం.అవంతరాలు ఎదురైనా పట్టుసడలని ధీరత్వం.ఎనిమిది గంటల పని దినం కోసం ప్రాణత్యాగాలకు వెరవని చైతన్యం.ఎన్ని దశాబ్దాలు, శతాబ్దాలు గడిచినా చెరగనిది అమరుల రక్త తర్పణం.అసలు 1886 మే 1న ఏం జరిగింది? అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ లక్షలాది మంది కార్మికులు సమ్మె చేశారు.ఆ సమ్మె సందర్భంగా మే 3న






శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపి ఆరుగురు ప్రాణాలను బలిగొన్నారు.ఈ దారుణ హత్యకాండను నిరసిస్తూ మే 4వ తేదీ చికాగో నగరంలోని హే-మార్కెట్ వద్ద పెద్ద సభ జరిపారు.లిప్రశాతంగా జరు గుతున్న ఆ సభపై పోలీసులు విరుచుకుపడ్డారు.

అందులో పాల్గొన్న వారిపైనా కాల్పులు జరిపారు.ఆ ప్రాంతమంతా రక్తసిక్తమై కార్మికుల హాహాకారాలతో దద్దరిల్లింది. ఒక పోలీసు సార్జెంట్ను హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులైన ఆగస్ట్ స్పైస్, ఆల్బర్ట్ పార్సన్స్, అడాల్ఫ్ ఫిషర్, జార్జ్ ఎంగెల్లను ఆనాటి పాలక వర్గం ఉరితీసింది.అని విశాఖ నగరంలోని వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయకులు కార్మికులు పునరుద్ఘాటించారు,,ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాల ప్రదర్శనలు ప్రజలను ఆకర్షించాయి,,డప్పు కళారూపం,కుర్చీ వీధి నాటిక తదితరకళారూపాలుప్రజలనుఆకట్టుకున్నాయి,,విశాఖ నగరంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటికరణకు వ్యతిరేకముగా ఐక్య పోరాటాలు చెయ్యడానికి తామంతా సిద్దంగా ఉన్నామని విశాఖ నగర కమిటీ అధ్వార్యంలో గాజువాక కణితి రోడ్డులో జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కార్మిక నాయకులు పాలకులను హెచ్చరించారు,,ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్వీ యస్ కే కుమార్,గాజువాక నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి జగ్గుణయుడు,సీనియర్ నాయకులు సీహెచ్ నరసింగ్ రావు,శ్రామిక మహిల రాష్ట్ర నాయకురాలు పి మణి,స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ నమ్మి రమణ,గంగవరం పోర్టు కార్మిక సంఘం నాయకులు బి జగన్ తదితరులు ముఖ్య అతిధులుగాహాజరయ్యారు,,మరియుప్రజానాట్యమండలి కళాకారులు స్టాలిన్(వాసు), యన్ వి రమణ,తాతరావు,సీనియర్కళాకారులుమౌలాలి,నాగేశ్వర్రావు, మనీషా,పాల్గొన్నారు,








# కురువలకు ప్రాధాన్యత ఇవ్వని తెలుగుదేశం పార్టీ

- చంద్రబాబు కురువులను మరోసారి మోసం చేశాడు
- కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న




జనసముద్రం ప్రతినిధి: పెద్దకడబూరు, తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో కురువలను, యాదవులను ఒకే విధంగా చూస్తూ గొర్రెల పెంపకదారులకు సంబంధించిన విషయంలో చంద్రబాబు తమ ధోరణి మార్చుకోవట్లేదని కురువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శివన్న దుయ్యబట్టారు. అయ్యా చంద్రబాబు గారు కురువలు గొర్రెల కాపరులు, యాదవులు గోవుల కాపరులు ఒకటే అనే ధోరణిలో నీ ప్రవర్తన నేటికీ మారడం లేదు. కురుబ బీసీ బీలో ఉన్నారు, యాదవులు బీసీ డీలో ఉన్నారు, నేటికీ కూడా కురువలను, యాదవులను ఒకే జాబితాలో చూస్తూ కురువలు గొర్రెల కాపర్లు, యాదవులు ఆవులను కాచుకునేవారు అది కూడా గమనించకుండా గతంలో మాదిరిగానే కురువలను మోసం చేసే విధంగా మేనిఫెస్టోలో కురుబ యాదవులను కలుపుతూ పెట్టడం సమంజసంగా లేదు. గత 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు కురువలను మోసం చేసిన మొట్టమొదటి వ్యక్తివి మీరే, మరలా ఈ మ్యానిఫెస్టోలో కూడా కించపరుస్తూ యాదవ తర్వాత కురుబ ఉంచి కురుబల కు రావాల్సిన అన్ని ఫలాలను యాదవులకు కట్టబెట్టే విధంగా నీ ధోరణి ఉంది, ఇది కురుబ సోదరులందరూ గమనించి మొట్టమొదటిగా కుప్పంలో ఉండే కురుబలు అందరు కూడా ఓటు రూపంలో చంద్రబాబును ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా కురుబ, కురువలు చంద్రబాబుకు ఓటు వేయద్దని మన జాతిని కించపరిచే విధంగా మ్యానిఫెస్టోలో ఉంచారని ఆయన ప్రవర్తన తీరు మారేవరకు ఆయనకు బుద్ధి చెప్పాలని తెలిపారు.

# ఎమ్మెల్యే కుంభంను మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న,ఆంజనేయులు గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా మే. 1,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తీన్మార్ మల్లన్న మరియు కాసుల ఆంజనేయులు గౌడ్.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మద్దతు తెలిపారు.



# మానవత్వం చాటుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



రంగారెడ్డి జిల్లా (మే. 1)జనసముద్రం న్యూస్
అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటసింగారం గ్రామ శివారు సమీపంలో మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన మహేష్ దంపతులు హైదరాబాదు నుండి చౌటుప్పల్ వెళ్లే మార్గమధ్యలో ప్రమాదవశాత్తు గాయపడిన వారిని అటుగా వెళుతున్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ తన కాన్వాయ్ ని ఆపి ప్రధమ చికిత్స చేసి క్షేత్రగాత్రులను హాస్పిటల్ కి పంపించడం జరిగింది.

# భవన నిర్మాణ సంగం ఆధ్వర్యంలో ఘనంగా 138వ మేడే వేడుకలు




జనసముద్రం న్యూస్ మే 01:డిండి : ప్రపంచ కార్మికుల138వ మేడే వేడుకలను పురస్కరించుకొని నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక భవన నిర్మాణ కార్మిక సంగం భవనము నందు అధ్యక్షులు భూషిపాక సాయిలు జెండా ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక,శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే అని,కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి సంవత్సరం మేడే వేడుకలను కార్మికులందరూఘనంగాజరుపుకోవాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అవుట చెన్నయ్య,సంఘం సభ్యులు ఆవుల మల్లయ్య,వావిళ్ళ తిరుపతయ్య,నిరంజన్,రేనయ్య,బీరయ్య,శ్రీనివాసులు,మేకల రేనయ్య,ఆనంద్,రమేష్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరించిన పార్టీ జనరల్ సెక్రెటరీ కొరివి



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, మే 1:
మండలం లోని ముష్టికుంట గ్రామంలో సిపిఎం పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా జరిగిన మేడే ఉత్సవాలు జరిగినవి. పార్టీ జెండాని కార్యదర్శి కోరివి ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బంధం వెంకటరాజ్యం, శంకరరావు, పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బంధం కాటమయ్య ,పార్టీ మండల కమిటీ సభ్యులు పిల్లలు అప్పారావు, అప్పాచారి, సిఐటియు నాయకులు బాబు, ఎస్.కె కాసిం, గ్రామ కమిటీ సభ్యులు దారుగాని కొండలు, దుగ్గి వెంకటేశ్వర్లు, పార్టీ సభ్యులు వాసు, చింతాల్ నాగేశ్వరావు, భద్రాచలం, ఆనందరావు, కొట్టే ప్రసాద్, పెయింట్ సాహెబ్, శాఖా కార్యదర్శులు ఎస్కే నజీర్, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, పిల్లలు నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.